http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 5 జూలై 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



# ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలే

- ప్రధాని మోదీలాగా ఇందిరా గాంధీ భయపడ లేదు : ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే
- ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్రం ఇస్తామని ఇందిరాగాంధీ ప్రకటించారు.. అదే పని ఆమె చేసి చూపించారు..
- క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల పని.. రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసి వేయాలని బీజేపీ చూస్తోంది
- సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలోనే లేదని బీజేపీ చెపుతుంది.. ఆ విషయంపై మోదీ ఎందుకు నోరు విప్పరు?
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం.. హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణం కార్యకర్తలే.. అందరూ కలిసికట్టుగా భారత రాష్ట్ర సమితిని ఓడించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారు

3

మూణ్నాళ్ల ముచ్చటే అన్నారు..

# అపోహలను పటాపంచలు చేశాం

- ఢిల్లీలో ఉండే మోడీ అయినా..
- గల్లీలో ఉండే కేడీ అయినా రండీ తేల్చుకుందాం
- రైతుల శ్రేయస్సు కోసం చేసిన పనులపై బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు రేవంత్ సవాల్
- ఒడిదొడుకులు అధిగమించి ముందుకెళ్తున్నాం
- వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయి
- మహిళలకు రిజర్వేషన్లు అమలు కానున్నాయి
- కార్యకర్తలకు అన్ని పదవులు దక్కే వరకూ విశ్రాంతి తీసుకోబోం



### గ్రీన్ ట్రాన్స్‌ఫర్మేషన్ దిశగా

## అడుగులు వేస్తున్నాం

- ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న సుస్థిర మైనింగ్ పద్ధతులను తెలుసుకోవడంలో వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ సదస్సు చాలా కీలకం
- ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్రప్రభుత్వం ఈ దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంది
- బొగ్గు, గనుల రంగం ఆత్మనిర్భరత సాధించాలంటే ప్రపంచస్థాయి ఆలోచనల అమలు అవసరం
- ప్రకృతిని, ప్రజలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తేనే సుస్థిర మైనింగ్ సాధ్యం
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### మీలాంటోళ్లను చూసి

# భయపడం

- టీపీఏసీ భేటీలో ఖర్గే వ్యాఖ్యలు
- "నలుగురైదుగురు గ్రూపులు కడితే భయపడతాం అనుకుంటున్నారా?
- ఇష్టారాజ్యంగా వ్యవహరించే నేతలను నేనూ రాహుల్ అసలు పట్టించుకోం
- వాళ్ల సంగతి పార్టీ క్రమశిక్షణా కమిటీ తేలుస్తుంది
- కాంగ్రెస్‌లో కొంత మంది నేతలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు



హైదరాబాద్

ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కొందరు ఎమ్మెల్యేలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "నలుగురైదుగురు గ్రూపులు కడితే భయపడతాం అనుకుంటున్నారా?. ఇష్టారాజ్యంగా వ్యవహరించే నేతలను నేనూ రాహుల్ అసలు పట్టించుకోం. వాళ్ల సంగతి పార్టీ క్రమశిక్షణా కమిటీ తేలుస్తుంది. అందుకే పార్టీ నేతలు ఇష్టానుసారం మాట్లాడొద్దు. పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఒకే తాటిపై నిలవాలి" అని సున్నితంగా హెచ్చరించారు. మరో సీనియర్ నేత, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా తరచూ వివాదాస్పదంగా వ్యవహరిస్తున్న నేతలకు చురకలంటించారు. - మిగతా3లో



### టీవీకే సీఎం అభ్యర్థిగా

## నటుడు విజయ్

- వేర్పాటువాదులతో పొత్తు ఉండదు: టీవీకే చీఫ్ విజయ్
- బీజేపీ విభజన రాజకీయాలు చేస్తోంది
- ఆ పార్టీ విష రాజకీయాలు తమిళనాడులో చెల్లవు
- ఈ ఎన్నికల్లో వేర్పాటువాదులతో పొత్తు ఉండదు



## కాంగ్రెస్ తీరు ఇప్పటికైనా మారాలి

- కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు
- గత 75 ఏళ్లుగా ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఓ ఓటు బ్యాంకుగా చూస్తోంది
- మైనార్టీల్లో చాలా మంది ఇప్పటికీ పేదవారిగానే ఉండిపోవడానికి కాంగ్రెస్ పార్టీయే కారణం
- మేం లౌకికవాదులం. కులం, మతం ఆధారంగా రాజకీయాలు చేయం

## భాజపాకు మహిళా సారథి?

- రేసులో నిర్మలా సీతారామన్, పురందేశ్వరి!
- జాతీయ అధ్యక్షుడి ఎన్నికను నిర్వహించాలంటే కనీసం 19 రాష్ట్రాల్లో నూతన సారథుల నియామకాలు పూర్తి కావాలి
- ఇప్పటివరకు 16 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులు ఖరారు
- ఈసారి భాజపా జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఊహాగానాలు

## రేవంత్.. నిరుద్యోగుల నిర్బంధం, అరెస్ట్ దుర్మార్గం

- 'ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని రాహుల్ గాంధీ చేసిన ద్రోహంపై నిలదీసేందుకు వచ్చిన నిరుద్యోగులను అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య.
- ఇందిరమ్మ రాజ్యంలో సచివాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఊదరగొట్టిన సీఎం రేవంత్ కు నిరుద్యోగుల కష్టాలు కనిపించడం లేదా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



# టీవీకే సీఎం అభ్యర్థిగా నటుడు విజయ్

తమిళగ వెట్రి కళగం పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించింది. అలాగే ముఖ్యమంత్రి అభ్యర్థిని ఖరారు చేసింది. పార్టీ అధినేత, ప్రముఖ నటుడు విజయ్ పేరును శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. శుక్రవారం ఉదయం చెన్నైలోని పార్టీ ప్రధానకార్యాలయంలో విజయ్ అధ్యక్షతన టీవీకే పార్టీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ భేటీలో విజయ్‌ను సీఎం అభ్యర్థిగా ఎన్నుకుంది టీవీకే కార్యవర్గం. అలాగే.. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించింది. అంతేకాదు పలు కీలక తీర్మానాలను ఆమోదించారు.

"బీజేపీ విభజన రాజకీయాలు చేస్తోంది. ఆ పార్టీ విష రాజకీయాలు తమిళనాడులో చెల్లవు. ఈ ఎన్నికల్లో వేర్పాటువాదులతో పొత్తు ఉండదు"

:::విజయ్

వచ్చే నెలలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని, అటుపై ఎన్నికల దాకా గ్రామగ్రామాన బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయించింది. విజయ్‌ను ప్రజలకు మరింత దగ్గరగా తీసుకెళ్లేందుకు అవసరమయ్యే కార్యాచరణను సిద్ధం



చేయడానికి, దానిని అమలు చేయడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని టీవీకే భావిస్తోంది.

అంతేకాదు.. తాజాగా అమిత్ షా చేసిన ఆంగ్ల భాష కామెంట్లు.. తమిళనాడుపై నేరుగా చేసిన దాడిగా టీవీకే పేర్కొంటూ ఖండించింది. బలవంతంగా హిందీని, సంస్కృత భాషను తమిళనాడులో ప్రవేశపెట్టే ప్రయత్నాన్ని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమని తీర్మానంలో టీవీకే స్పష్టం చేసింది. అలాగే.. ఎలక్టోరల్ రివిజన్ చేపట్టాలన్న కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాన్ని టీవీకే తప్పుబట్టింది. ఇది బీజేపీకి అనుకూలంగా జరుగుతున్న ప్రయత్నమేనని, రాష్ట్రంలో మైనారిటీల ఓట్లను తగ్గించే ప్రయత్నమేనని ఆరోపించింది. భారత సినీ పరిశ్రమలో అగ్రహీరోగా కొనసాగుతున్న విజయ్ రాజకీయ రంగ ప్రవేశం గురించి తమిళనాట మాత్రమే కాదు.. యావత్ దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. అనూహ్యంగా.. 2024 ఫిబ్రవరి 2వ తేదీన సెక్యులర్ సోషియల్ జస్టిస్ అనే సిద్ధాంతంతో తమిళగ వెట్రి కళగం పార్టీని విజయ్ ప్రకటించారు. అదే ఏడాది అక్టోబర్ 27న విల్లుపురం జిల్లా విక్రవండిలో తొలి రాజకీయ మహాసభ నిర్వహించగా.. అది సూపర్ సక్సెస్ అయ్యింది. ఆ మహాసభ వేదికగా.. తన పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలు ప్రకటించారాయన. పెరియార్, అంబేడ్కర్, కామరాజ్, వేలు నాచియార్ తదితరుల ఆశయాలపై నడుస్తానని స్పష్టం చేశారు. అప్పటి నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు గుప్పిస్తూ వస్తున్నారు. నీట్, జాతీయ నూతన విద్యా విధానం.. త్రిభాషా సిద్ధాంతం అమలు లాంటి అంశాలతో పాటు రాష్ట్రంలో జరుగుతున్న అఘాయిత్యాలపై స్పందిస్తూ రాజకీయంగానూ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తూ వస్తున్నారు.

# అమెరికా విషయంలో ఆచితూచి అడుగులు


**న్యూఢిల్లీ :** రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై 500% పన్నులు విధిస్తామన్న అమెరికా బెదిరింపులపై కేంద్ర మంత్ర జై శంకర్ స్పందించారు. ఈ అంశం భారత్ ప్రయోజనాలపై ప్రభావం చూపుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధన భద్రత విషయంలో భారత్ తన నిర్ణయం తీసుకుంటుందని, అమెరికా చర్యలను గమనిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడంపై అమెరికా ఆంక్షలు విధిస్తే భారత్ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.ఆంక్షలు కొనసాగుతున్నా రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై 500 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తామనే అమెరికా బెదిరింపులపై భారత విదేశాంగా శాఖ మంత్రి ఎస్ జైశంకర్ స్పందించారు. వాషింగ్టన్ డీసీలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రష్యాతో వ్యాపారం కొనసాగిస్తున్న దేశాలపై అమెరికా విధించబోయే 500 శాతం దిగుమతి సుంకాలపై ఆందోళనలను వ్యక్తం చేశారు. అమెరికా కాంగ్రెస్ సభ్యుడు లిండ్సే గ్రాహమ్ ప్రవేశపెట్టిన కొత్త బిల్లును దృష్టిలో ఉంచుకుని ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. "లిండ్సే గ్రాహమ్ ప్రతిపాదించిన బిల్లు అమెరికా కాంగ్రెస్ చర్య అయితే అది భారత ప్రయోజనాలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున మేం దానిని గమనించాల్సిందే" అని జైశంకర్ పేర్కొన్నారు.ఇంధన భద్రతల విషయంలో భారత్‌కు



ఉన్న ప్రయోజనాలను మేము ఆయనకు (గ్రాహమ్) స్పష్టంగా వివరించాం... ఈ సమస్య ఎదురైనప్పుడు తగిన విధంగా స్పందిస్తాం" అని ఆయన అన్నారు. అమెరికా రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహమ్ ఇటీవల ఏబీసీ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ:. "రష్యా నుంచి ఉత్పత్తులు కొంటూ ఉక్రెయిన్‌కు సహాయం చేయకుంటే అప్పుడు మీ ఉత్పత్తులపై 500 శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తాం" అని చెప్పారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ బిల్లును ఆమోదించినట్లు గ్రాహమ్ వెల్లడించారు. ఈ బిల్లుకు ఇప్పటికే 84 మంది సెనేటర్లు సంతకం చేశారు. భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చలు సాగుతున్న వేళ ట్రంప్ బెదిరింపులకు దిగారు.ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర మొదలైన తర్వాత.. ఆ దేశంపై అమెరికా, పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించాయి. దీంతో రష్యా చమురుకు డిమాండ్ తగ్గిపోవడంతో తక్కువ ధరకే విక్రయించడానికి రష్యా ముందుకొచ్చింది. ఈ చమురును రాయితీపై భారత్ దిగుమతి చేసుకుంటోంది. మే 2025 నాటికి, రోజుకి 1.96 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురును భారత్ దిగుమతి చేసుకుంది. ఈ మార్పుతో రష్యా చమురు, భారత మొత్తం ముడి చమురు దిగుమతుల్లో 1 శాతం నుంచి 44 శాతానికి పెరిగింది. ఇది అమెరికాకు అత్యంత ఆందోళనకర విషయం కావచ్చు.కాగా, దీనిపై విదేశాంగ మంత్రి జైశంకర్ స్పందిస్తూ.. "భారత్-అమెరికా సంబంధాల విషయంలో మేమే నిర్ణయం తీసుకుంటాం.. పాకిస్థాన్ కాదు" అని పేర్కొంటూ ఇటీవల భారత్ పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందంపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కాగా, ఈ బిల్లు అమెరికా పార్లమెంటులో మ దారి తీసే అవకాశమున్నా, భారత్ మాత్రం తన జాతీయ ప్రయోజనాలు, ఇంధన భద్రతల విషయంలో స్పష్టమైన దృక్కోణాన్ని చూపించింది. అమెరికా సరైన దౌత్యపరమైన మార్గాన్ని ఎంచుకుంటుందా? లేక వాణిజ్య యుద్ధానికి దిగుతుందా? అనేది త్వరలో తేలనుంది.

# టూరిస్ట్ స్పాట్‌కు కర్రెగట్టు

**రాయ్ పూర్ :** ఊటీని సందర్శించడానికి దేశవ్యాప్తంగా పర్యాటకులు ఆసక్తి చూపిస్తుంటారు. ప్రపంచవ్యాప్తంగా కూడా సందర్శకులు వస్తూ ఉంటారు. అయితే తెలంగాణ వాసులు ఇకపై వేసవికాలంలోనే కాదు.. ఏ కాలంలో కూడా ఊటీ వెళ్లాల్సిన అవసరం లేదు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఊటీని అందుబాటులోకి తీసుకురానుంది. తెలంగాణలో ఉన్న కర్రెగుట్టల ప్రాంతాన్ని కేంద్రం పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేయనుంది. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తయినట్టు తెలుస్తోంది. ఇటీవల ఈ ప్రాంతంలో మావోయిస్టులను కేంద్రం ఏరివేసింది. చాలా రోజులపాటు కేంద్ర బలగాలు ఈ ప్రాంతంలో తిష్ట వేశాయి. మావోయిస్టులను భారీ సంఖ్యలో హతమార్చాయి. మంటూ వేసవిలో మావోయిస్టుల ఏరివేతను అత్యంత విజయవంతంగా చేపట్టాయి. దీంతో ఈ ప్రాంతం మావోయిస్టుల నుంచి కేంద్ర బలగాల చేతిలోకి వచ్చింది. ఇక్కడ కొండలు, చెట్లు, జలపాతాలు అద్భుతంగా ఉన్న నేపథ్యంలో.. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చాలని కేంద్రం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఆ దిశగా ప్రణాళికలను రూపొందించినట్టు సమాచారం.కర్రెగుట్టల ప్రాంతంలో వాతావరణం అద్భుతంగా ఉంటుంది. ఒకరకంగా ఇది ఊటీ లాగానే



ఉంటుంది. ఊటికి మించిన గుహలు ఎక్కడ ఉన్నాయి. ఇక జలపాతాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అడవులయితే అత్యంత దట్టంగా ఉంటాయి. ఇక్కడ వాతావరణం వేసవిలో కూడా అద్భుతంగా ఉంటుంది. అందువల్లే ఈ ప్రాంతాన్ని తెలంగాణ ఊటీ లాగా మార్చాలని కేంద్రం భావిస్తున్నట్టు తెలుస్తోంది.. దీనికి సంబంధించి కేంద్ర హోం శాఖ మంత్రి కూడా సంకేతాలు ఇచ్చినట్టు సమాచారం. అయితే ఈ ప్రాంతం దట్టమైన అడవి మధ్యలో ఉన్న నేపథ్యంలో పర్యాటకులకు భద్రత కల్పించే బాధ్యత కూడా కేంద్రం తీసుకుంటుందని తెలుస్తోంది. ఇక్కడ అతిపెద్ద సాయుధ బలగాల శిక్షణ కేంద్రాన్ని నిర్మించాలని కేంద్రం భావిస్తున్నట్టు తెలుస్తోంది..ఇక్కడి వాతావరణం విభిన్నంగా ఉండడం.. మండువేసవిలోనూ చల్లగా ఉండడంవల్ల.. పర్యా టకంగా అభివృద్ధి చేయాలని కేంద్ర భావిస్తున్నట్లు తెలుస్తోం ది.. ఇక్కడ భారీగా రహదారులు నిర్మించాలని.. పర్యాటకు లకు అనుకూలంగా ఉండే విధంగా హోటల్స్, రిసార్టులు నిర్మించాలని కేంద్రం భావిస్తున్నట్టు తెలుస్తోంది. అంతేకాకుం డా ఇతర హంగులు కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తారని తెలుస్తోంది.. ఒకప్పుడు ఈ ప్రాంతం మావోయిస్టులకు పెట్టని కోట కాబట్టి ప్రతి ఐదు కిలోమీటర్ల కు ఒకటి చొప్పున ఫార్వర్డ్ ఆపరేషన్ బేస్ నిర్మించాలని కేంద్రం భావిస్తున్నట్టు సమాచారం. అయితే ఈ ప్రాంతంలో స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలు కూడా భద్రత కల్పిస్తాయని సమాచా రం. మరికొద్ది రోజుల్లో ఈ ప్రాంతం అభివృద్ధికి సంబంధించి కేంద్రం స్పష్టమైన ఆదేశాలు ఇస్తుందని తెలుస్తోంది.

# భాజపాకు మహిళా సారథి?



**దిల్లీ:** సంస్థాగత ఎన్నికల ప్రక్రియను భారతీయ జనతా పార్టీ (భాజపా) ముమ్మరంగా నిర్వహిస్తోంది. జాతీయ అధ్యక్షుడి ఎన్నికను నిర్వహించాలంటే కనీసం 19 రాష్ట్రాల్లో నూతన సారథుల నియామకాలు పూర్తి కావాలి. ఇప్పటివరకు 16 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులను ఖరారు చేశారు. మధ్యప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రాలకూ మరికొన్ని రోజుల్లో కొత్త నేతలను నియమించనున్నారు. ఆ తర్వాత పార్టీ నిబంధనల ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. ఈసారి భాజపా జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఊహాగానాలు వెలువడుతున్నాయి. జాతీయ అధ్యక్ష పదవి రేసులో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ఏపీ భాజపా ఎంపీ పురందేశ్వరి, భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వానతీ శ్రీనివాసన్‌ల పేర్లు వినిపిస్తున్నాయి. పార్టీలో మహిళలకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో మొట్టమొదటి మహిళా నాయకురాలిని ఎన్నుకునేందుకు అధిష్ఠానం చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి.

**నిర్మలా సీతారామన్**

భాజపా అధ్యక్ష పదవి రేసులో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మొదటి స్థానంలో ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. పార్టీలోని అత్యంత ప్రభావవంతమైన మహిళల్లో ఆమె ఒకరు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంలో 2019లో తొలిసారి నిర్మలమ్మ ఆర్థికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి.. ఇప్పటికీ అదే పదవిలో కొనసాగుతున్నారు. ఇటీవల భాజపా ప్రధాన కార్యాలయంలో నిర్మలా సీతారామన్.. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా, పార్టీ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌లను కలిసినట్లు తెలుస్తోంది.

**దగ్గుబాటి పురందేశ్వరి**

రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి భాజపా జాతీయ అధ్యక్ష పదవి రేసులో ఉన్నారు. ఆమె భాజపా ఆంధ్రప్రదేశ్ యూనిట్ చీఫ్‌గా పని చేశారు. ఉగ్రవాదంతో అంటకాగుతూ భారత్‌పై విషం చిమ్ముతున్న పాకిస్థాన్ కుయుక్తుల్ని అంతర్జాతీయ వేదికపై ఎండగట్టేందుకు కేంద్రం ఏర్పాటుచేసిన ఏడు అఖిలపక్ష బృందాల్లోని ఓ బృందానికి పురందేశ్వరి ప్రాతినిధ్యం వహించారు. ఫ్రాన్స్, యూకే, ఈయూ, ఇటలీ, డెన్మార్క్, జర్మనీ దేశాల్లో పర్యటించి.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని ప్రపంచ దేశాలకు స్పష్టంచేశారు.

**వానతీ శ్రీనివాసన్**


భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు, తమిళనాడు ఎమ్మెల్యే వానతీ శ్రీనివాసన్ 1993 నుంచి భాజపాలో కొనసాగుతున్నారు. ఆమె 2021 ఎన్నికల్లో.. నటుడు, మక్కల్ నీది మయ్యం వ్యవస్థాపకుడు అయిన కమల్ హాసన్‌ను ఓడించి కోయంబత్తూర్ (దక్షిణ) స్థానాన్ని గెలుచుకున్నారు. 2022లో భాజపా కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు.

## కాంగ్రెస్ తీరు ఇప్పటికైనా మారాలి



**దిల్లీ:** భారత్‌లో మైనార్టీలు అనుభవిస్తున్న వసతులు ప్రపంచంలో ఏ దేశ ప్రజలూ అనుభవించట్లేదని కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. గత 75 ఏళ్లుగా ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఓ ఓటు బ్యాంకుగా చూస్తోందని విమర్శించారు. దీనివల్ల వారికి నష్టం చేకూరుతోందని.. కాంగ్రెస్‌కు మాత్రమే లబ్ధి కలుగుతోందని అన్నారు. శుక్రవారం ఆయన హజ్ యాత్రపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. మైనార్టీల్లో చాలా మంది ఇప్పటికీ పేదవారిగానే ఉండిపోవడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని మండిపడ్డారు. దీనికి స్వస్తి పలకాల్సిన అవసరముందని, ఇప్పటికైనా కాంగ్రెస్ తీరు మార్చుకోవాలని హితవు పలికారు. మరోవైపు బిహార్ ఎన్నికలపైనా రిజిజు స్పందించారు. ఏఐఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ ఇటీవల ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు లేఖ రాసిన సంగతి తెలిసిందే. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐఎంఐఎంను మహాఘట్‌బంధన్‌లో చేర్చుకోవాలని ఆ లేఖ సారాంశం. దీనిపై రిజిజు మాట్లాడుతూ.. " మేం లౌకికవాదులం. కులం, మతం ఆధారంగా రాజకీయాలు చేయం. అలాంటి పార్టీలు మతపరమైనవి. భారత్‌లో అన్ని మతాల ప్రజలు సురక్షితంగా, సమాన హక్కులతో జీవిస్తున్నారు. ఆ కూటమిలో ఏఐఎంఐఎం చేరినా పెద్దగా ప్రభావం ఉండబోదు. కానీ, మతాల ఆధారంగా రాజకీయాలు చేయడం సరికాదు" అని అన్నారు.

## కేరళలో మళ్లీ నిపా వైరస్ కలకలం.. మూడు జిల్లాల్లో అలెర్ట్




**తిరువనంతపురం:** కేరళలో మళ్లీ నిపా వైరస్ కలకలం రేపుతున్నది. ఇద్దరు వ్యక్తుల్లో నిపా వైరస్ లక్షణాలు గుర్తించారు. దీంతో ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మూడు జిల్లాల్లో అలెర్ట్ ప్రకటించారు. కోజికోడ్, మలప్పురంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించగా రెండు అనుమానిత నిపా కేసులు వెలుగులోకి వచ్చాయి. మలప్పురం, పాలక్కాడ్ జిల్లాలకు చెందిన వ్యక్తుల నమూనాలను పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపారు. కాగా, కేరళలో మరోసారి నిపా వైరస్ వ్యాప్తిపై ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ శుక్రవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. కోజికోడ్, మలప్పురం, పాలక్కాడ్ జిల్లాల్లో ఆరోగ్యపరంగా హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. కాంటాక్ట్ ట్రేసింగ్, రోగ లక్షణాల గుర్తింపుతోపాటు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి ప్రాంతంలో 26 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఏవైనా అసహజ మరణాలు సంభవించాయా అన్నది తనిఖీ చేయాలని అధికారులను కోరినట్లు వివరించారు.

## బీహార్ ఘట్ బంధన్‌తో మజ్లీస్ బంధం



**పాట్నా :** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రాకుండా నిరోధించడమే లక్ష్యంగా తమ పార్టీ బీహార్‌లోని ప్రతిపక్ష మహాఘటబంధన్ నాయకులను సంప్రదించిందని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదివారం తెలిపారు. తమ రాష్ట్ర పార్టీ చీఫ్ అఖ్తరుల్ ఇమాన్, కాంగ్రెస్, ఆర్జేడీ, ఇతరులతో కూడిన మహాఘట్బంధన్ నాయకులను సంప్రదించారని, బీజేపీ, దాని మిత్రదేశాలకు వ్యతిరేకంగా పోరాడటానికి ఆసక్తిని వ్యక్తం చేశారని ఒవైసీ అన్నారు. "మా రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్, మహాఘట్బంధన్‌లోని కొంతమంది నాయకులతో మాట్లాడారు, బీహార్‌లో బిజెపి లేదా ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రావాలని మేం కోరుకోవడం లేదని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.ఇప్పుడు బీహార్‌లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రావాలా? వద్దా? అనేది ఈ రాజకీయ పార్టీలపైనే ఆధారపడి ఉంది" అని ఒవైసీ తెలిపారు. బీహార్‌లోని సీమాంచల్ ప్రాంతంలో బలమైన ఉనికిని కలిగి ఉన్న ఎంఐఎం 2022లో దాని ఐదుగురు ఎమ్మెల్యేలలో నలుగురులో చేరడంతో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. తమ పార్టీ సీమాంచల్ నుంచే కాకుండా బయట కూడా అభ్యర్థులను నిలబెడుతుందని ఒవైసీ అన్నారు. "వారు (మహాఘట్‌బంధన్) తమతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా లేకుంటే, తాము ప్రతిచోటా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం.." అని ఆయన అన్నారు. అంతకుముందు బీహార్‌లో ఓటర్ల జాబితాల "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్"ను వ్యతిరేకిస్తూ ఒవైసీ భారత ఎన్నికల సంఘానికి లేఖ రాశారు."ఇది చట్టబద్ధంగా ప్రశ్నార్థకమైన చర్య అని, ఇది రాబోయే ఎన్నికలలో నిజమైన ఓటర్లకు స్వరం లేకుండా చేస్తుంది" అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. "ఓటరు జాబితాలో నమోదు కావడానికి, ప్రతి పౌరుడు ఇప్పుడు వారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో నిరూపించే పత్రాలను మాత్రమే కాకుండా, వారి తల్లిదండ్రులు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో కూడా చూపించాల్సి ఉంటుంది. ఉత్తమ అంచనాలు కూడా జననాలలో మూడింట ఒక వంతు మాత్రమే నమోదు అయ్యాయని చెబుతున్నాయి. చాలా ప్రభుత్వ పత్రాలు లోపాలతో నిండి ఉన్నాయి" అని ఆయన ఎక్స్‌లో తెలిపారు. అలాంటి ప్రక్రియ నిర్వహించడం వల్ల పేదలు ఓటర్ల జాబితా నుండి తొలగించబడతారని, ఇది వారి రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమేనని కూడా ఆయన వాదించారు.

# గ్రీన్ ట్రాన్స్‌ఫర్మేషన్ దిశగా అడుగులు వేస్తున్నాం




**హైదరాబాద్:** గ్రీన్ టెక్నాలజీని ప్రోత్సహించేందుకు, గ్రీన్ ట్రాన్స్‌ఫర్మేషన్ దిశగా మోదీ ప్రభుత్వం అడుగులు వేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఉద్ఘాటించారు. ఇందుకోసం కోల్ గ్యాసిఫికేషన్, రెన్యూవబుల్ ఎనర్జీ డైవర్సిఫికేషన్, పెద్దమొత్తంలో మొక్కల పెంపకం, తవ్వకం పూర్తయిన గనుల రీపర్పసింగ్ వంటివాటిపై మోదీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పుకొచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లో అట్టహాసంగా వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సదస్సులో జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న సుస్థిర మైనింగ్ పద్ధతులను తెలుసుకోవడంలో వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ సదస్సు చాలా కీలకమని కిషన్‌రెడ్డి వెల్లడించారు. మైనింగ్ రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చాలా అవసరమని వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్రప్రభుత్వం ఈ దిశగా కీలక నిర్ణయాలు తీసుకుందని ఉద్ఘాటించారు. బొగ్గు, గనుల రంగం ఆత్మనిర్భరత సాధించాలంటే ప్రపంచస్థాయి ఆలోచనల అమలు అవసరమని చెప్పుకొచ్చారు. ప్రకృతిని, ప్రజలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తేనే సుస్థిర మైనింగ్ సాధ్యమని తెలిపారు. బొగ్గు, ఇతర మినరల్స్ ఉత్పత్తి, ప్రజాసంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, సాంకేతికతకు ప్రోత్సాహం అందించడం మోదీ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ఉద్ఘాటించారు కిషన్‌రెడ్డి. ఉత్పత్తి చేయడం ఎంత ముఖ్యమో.. బాధ్యతాయుతంగా మైన్ క్లోజర్‌పై దృష్టిపెట్టడం కూడా చాలా కీలకమని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. ఇందుకోసం సింగిల్ విండో సిస్టం తీసుకొచ్చామని అన్నారు. ఇందుకోసం త్వరగా అనుమతులను మంజూరు చేస్తున్నామని చెప్పారు. గనుల కోసం భూములు ఇస్తున్న వారికి అవసరమైన ఉపాధి అవకాశాలు కల్పించడం, వారి జీవన ప్రమాణాలను పెంచేందుకు మోదీ సర్కార్ కృషిచేస్తోందని చెప్పుకొచ్చారు. ఇన్సెంటివ్స్ ఇస్తున్నాం, పరిశోధనలకు, అధునాతన సాంకేతికతను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ ట్రస్ట్ ద్వారా ఎక్స్‌ప్లొరేషన్‌ను మరింతగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రైవేట్ సంస్థలను కూడా ఎక్స్‌ప్లొరేషన్ చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## మీలాంటోళ్లను చూసి భయపడం

-మొదటిపేజీ తరువాయి

"కాంగ్రెస్‌లో కొంత మంది నేతలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. మన ప్రతీ మూమెంట్ ప్రజలు గమనిస్తారు. అందుకే ఆచితూచి వ్యవహరించాలి. మీ వ్యవహార శైలితో పార్టీకి కొత్త నష్టం చేస్తే ఊరుకోం. పార్టీ ఉంటేనే మీరుంటారు. సొంత ఎజెండాతో పనిచేసే వారిపై వేటు తప్పదు. పార్టీ, ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న పోస్టులను వీలైనంత త్వరగా భర్తీ చేయాలి. జిల్లాల వారీగా ఆశావహుల లిస్టును పీసీసీ సిద్ధం చేయాలి అని సూచించారు. ఈ మీటింగ్ వేదికగా.. పార్టీ పదవులు, ప్రభుత్వ పోస్టుల భర్తీకి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే టీపీసీసీకి డెడ్ లైన్ విధించారు. "ఈ నెల 30 లోపు పోస్టులన్నీ భర్తీ చేయాలి. పదవులు భర్తీ కాకుంటే పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ దే బాధ్యత" అని ఖర్గే అన్నారు. ఆ సమయంలో సీఎం రేవంత్ కలగజేసుకుని ఇంచార్జీ మంత్రులు బాధ్యత తీసుకొని పదవుల భర్తీ కోసం లిస్టులు టీపీసీసీ చీఫ్‌కు పంపాలని చెప్పారు. ఆ వెంటనే ఖర్గే మరోసారి 'పార్టీలో పనిచేసిన వారికి.. అర్హత ఉన్నవాళ్లకే పదవులు ఇవ్వాలి" అని సూచించారు. టీపీసీసీ విస్తృత స్థాయి, కార్యవర్గ సమావేశాల్లోనూ ఖర్గే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశంసలు గుప్పించారు. మేనిఫెస్టో అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ కృషి అభినందనీయం. హామీలను అమలు చేసే ఏకైక పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోతుంది. తెలంగాణ లో పరిపాలన బావుంది, పార్టీ కార్యకర్తల పనితీరు బావుంది. పార్టీ మీ అందరికీ ఇచ్చిన పదవులను సద్వినియోగం చేసుకోవాలి. 50 ఏళ్ల క్రితం జరిగిన ఎమర్జెన్సీ గురించి మాట్లాడుతున్న బీజేపీ నేతలు.. 11 ఏళ్ల వారి పాలనలోని ఎమర్జెన్సీ పరిస్థితులు గురించి ఎందుకు మాట్లాడటం లేదు? అని ఖర్గే ప్రసంగించారు.

### జడ్చర్ల ఎమ్మెల్యేపై పీసీసీ చీఫ్ ఆగ్రహం

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆగ్రహంతో ఉన్నారు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో షోకాజ్ నోటీసులు ఇవ్వాలని క్రమశిక్షణా కమిటీని పీసీసీ చీఫ్ ఆదేశించారు. సోమవారం జరగబోయే క్రమశిక్షణ కమిటీ సమావేశంలో ఈ నోటీసులు జారీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మూణ్నాళ్ల ముచ్చటే అన్నారు.. అపోహలను పటాపంచలు చేశాం



**హైదరాబాద్:** మూడు రంగుల జెండా చేతబూని కల్వకుంట్ల గడీని బద్దలు కొట్టామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి గుండెను తడుతూ ప్రజాపాలన సాగిస్తున్నామని చెప్పారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభలో సీఎం మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయని.. మహిళలకు రిజర్వేషన్లు అమలు కానున్నాయని చెప్పారు. కార్యకర్తలకు అన్ని పదవులు దక్కే వరకూ విశ్రాంతి తీసుకోబోనని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని.. దాని కంటే ఒక్క సీటు తక్కువ వచ్చినా తనదే బాధ్యతని చెప్పారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఢిల్లీలో ఉండే మోడీ అయినా, గల్లీలోని కేడీ అయినా.. రైతు సంక్షేమం విషయంలో తేల్చుకునేందుకు రండి, సవాళ్లకు సిద్ధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలకు గట్టి సవాల్ విసిరారు. కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసి, వ్యవసాయాన్ని దండుగ నుంచి పండుగగా మార్చిన ఘనత తమదంటూ రేవంత్ రెడ్డి గర్వంగా వెల్లడించారు. 24 గంటల ఉచిత కరెంట్, రుణ మాఫీ సహా రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసినట్లు తెలిపారు.

### చర్చకు సిద్ధమా..

ఈ నేపథ్యంలో రైతుల శ్రేయస్సు కోసం చేసిన పనులపై బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు రేవంత్ సవాల్ చేశారు. రైతుల బాగు కోసం ఎవరు ఎంత చేశారో తేల్చుకునేందుకు రావాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు, పథకాలను అమలు చేస్తోందన్నారు సీఎం. అనేక కష్టాలు ఎదురైనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నిలబడి, సమస్యలను అధిగమించి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించే దిశగా పనిచేస్తోందన్నారు.

### రైస్ ఉత్పత్తి, కొనుగోలు

ఈ క్రమంలో తెలంగాణ రైతులు ఈ ఏడాది 2 కోట్ల మెట్రిక్ టన్నుల రైస్‌ను ఉత్పత్తి చేసినట్లు సీఎం గుర్తు చేశారు. ప్రజా పాలనలో ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులకు సరైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కేవలం 9 రోజుల వ్యవధిలో రూ. 9 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో రైతులకు ఆర్థిక భరోసాను అందించడమే కాకుండా, వ్యవసాయాన్ని ఒక పండుగగా మార్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

### ఒడిదొడుకులు అధిగమించి ముందుకెళ్తున్నాం

"కాంగ్రెస్ నేతలు కలిసి ఉండలేరని.. ఈ పాలన మూణ్నాళ్ల ముచ్చటే అని కొందరు అన్నారు. కానీ.. పార్టీ నేతలంతా ఐకమత్యంతో పనిచేస్తూ ఆ అపోహలను పటాపంచలు చేశారు. జనగణనతో పాటు కులగణన.. ఎస్సీ వర్గీకరణ చేస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాటిచ్చారు. హామీ ఇచ్చినట్టుగానే ఏడాదిలోపే కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసి చూపించాం. 18 నెలల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించాం. కష్టాలు, ఒడిదొడుకులు వచ్చాయి.. అన్నీ అధిగమించి ముందుకెళ్తున్నాం.

### ముఖ్య అతిథిగా..

ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం, రైతు సంక్షేమం, ఆర్థిక పునరుద్ధరణ కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న సామాజిక న్యాయ విజయ భేరి సభలో సీఎం ఈ మేరకు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీంతోపాటు అనేక మంది కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సామాజిక న్యాయానికి తూట్లు పొడిచేందుకే కాంగ్రెస్ సభ

**హైదరాబాద్:** సామాజిక న్యాయానికి తూట్లు పొడిచేందుకే కాంగ్రెస్ సభ నిర్వహిస్తోందని తెలంగాణ భాజపా అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు 'ఎక్స్' వేదికగా విమర్శించారు. కాంగ్రెస్ దోపిడీకి తెలంగాణ అక్షయ పాత్రగా మారిందని వ్యాఖ్యానించారు. గ్యారెంటీలు, హామీల పేరుతో హడావుడి తప్ప అమలులో మాత్రం శూన్యమని విమర్శించారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసి.. ఎస్సీ, ఎస్టీలకు సంకెళ్లు వేసి భీమ్ పేరుతో నాటకమాడుతోందన్నారు. ఎమర్జెన్సీతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాలకు తూట్లు పొడిచి.. న్యాయాన్ని, రాజ్యాంగ విలువలను కాంగ్రెస్ ఖూనీ చేసిందని ధ్వజమెత్తారు.

## నిరుద్యోగులకు గుడ్ న్యూస్

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు మరో ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేసేందుకు టీజీపీఎస్సీ సమాయాత్తమవుతోంది. పాఠశాల విద్యాశాఖ పరిధిలో దాదాపు 24 డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ల (డిప్యూటీ ఈఓ) పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటితో పాటు 110 అధ్యాపకులు, 8 పీడీ పోస్టులు సైతం ఖాళీగా ఉన్నట్లు విద్యాశాఖ తెలిపింది. ఈ పోస్టుల భర్తీకి త్వరలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు విద్యాశాఖ ఇప్పటికే టీజీపీఎస్సీకి అందించింది. నిజానికి, పాఠశాల విద్యాశాఖ పరిధిలో డిప్యూటీ ఈఓలు, ప్రభుత్వ డైట్, బీఈడీ కళాశాలలు, ఎస్సీఈఆర్టీలోని అధ్యాపకులు, సీనియర్ అధ్యాపకులతోపాటు మొత్తం 134 పోస్టులను టీజీపీఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు ఆర్థికశాఖ 2022లోనే అనుమతి ఇచ్చింది.ఇందులో 24 డిప్యూటీ ఈఓ, 110 అధ్యాపక, సీనియర్ అధ్యాపక పోస్టులు ఉన్నాయి. ఈ 134 పోస్టులతో పాటు తాజాగా దోమలగూడలోని ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీల్లో 8 ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) పోస్టులు భర్తీ చేసేందుకు కమిషన్‌కు ప్రతిపాదనలు అందాయి. మొత్తంగా 142 పోస్టులకు త్వరలోనే 5 వేర్వేరు నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి.ఉమ్మడి తెలంగాణ పరిధిలో మొత్తం 72 డిప్యూటీ ఈఓ పోస్టులు ఉండేవి. ఒక్కో రెవెన్యూ డివిజన్‌కు ఒకటి చొప్పున గతంలో కేటాయించారు. ప్రస్తుతం హైదరాబాద్ జిల్లాలో రెవెన్యూ డివిజన్లు రెండే ఉన్నప్పటికీ.. జనాభా, పాఠశాలలు సంఖ్య ఎక్కువగా ఉన్నాయి. దీంతో హైదరాబాద్ ఒక్క జిల్లాకే ఏకంగా 12 పోస్టులు రానున్నాయి. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో రెవెన్యూ డివిజన్లు పెరిగాయి. దీంతో 28 పోస్టులను మంజూరు చేయాలని 2 రోజుల క్రితం పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ప్రస్తుతం 33 జిల్లాలకు కలిపి కేవలం 12 డీఈఓ పోస్టులే ఉన్నాయి. అదనంగా మరో 21 పోస్టులను మంజూరు చేయాలనీ ప్రతిపాదనలు చేశారు. మొత్తంగా త్వరలోనే 28 డిప్యూటీ ఈఓ, 21 డీఈఓ పోస్టుల భర్తీకి ప్రకటన రానుంది

# ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలే



**హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణం కార్యకర్తలేనని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. ఇలా అందరూ కలిసికట్టుగా భారత రాష్ట్ర సమితిని ఓడించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారని చెప్పారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన 'కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి' సభలో ఖర్గే మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లే.. కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరుతుందని ఏఐసీసీ అధ్యక్షులు, ఎంపీ మల్లికార్జున్ ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు.

### ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

"గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారు. ప్రధాని మోదీ, అమిత్‌షా అబద్ధాలు చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం అందిస్తోంది. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ. 8,200 కోట్లు జమ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. గిగ్ వర్కర్ల హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొస్తోంది. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమే. బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోంది.

దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. దేశానికి ప్రధాని మోదీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చాలా చాలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కానీ వాళ్లు ఈ దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమిటని సూటిగా ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పటి వరకు ప్రధాని మోదీ 42 దేశాలు తిరిగారని గుర్తు చేశారు. కానీ ప్రజలు చనిపోతున్నా.. మణిపూర్ రాష్ట్రానికి మాత్రం ఆయన వెళ్లలేదని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను ఏదేదో చేస్తామని మోదీ ప్రభుత్వం ప్రకటించారన్నారు. కానీ ఎందుకు ఏం చేయలేదని మోదీ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. పాకిస్తాన్‌పై యుద్ధం చేయకుండా.. మిమ్మల్ని ఎవరు ఆపారంటూ సందేహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీలాగా ఇందిరా గాంధీ ప్రధానిగా భయపడ లేదన్నారు. ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం కల్పిస్తామని ఇందిరాగాంధీ ప్రకటించారని.. అదే పని ఆమె చేసి చూపించారన్నారు. క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల పని అంటూ అయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసి వేయాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలోనే లేదని బీజేపీ చెపుతుందన్నారు.

### ఆ విషయంపై మోదీ ఎందుకు నోరు విప్పరు?

దేశ ఆర్థిక పరిస్థితిని ప్రధాని మోదీ చిన్నాభిన్నం చేశారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలని 'ఆపరేషన్ సిందూర్'కు రాహుల్‌గాంధీతో పాటు కాంగ్రెస్ కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చింది. మరి మోదీ ఎందుకు యుద్ధాన్ని మధ్యలోనే ఆపేశారు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేయగానే యుద్ధం ఆపేశారు.. కానీ ఆ విషయంపై ప్రధాని నోరు విప్పరు. గతంలో అమెరికా బెదిరించినా ఇందిరాగాంధీ భయపడలేదు. దేశం కోసం ఇందిర, రాజీవ్‌గాంధీ ప్రాణాలు అర్పించారు. భాజపా, ఆర్ఎస్ఎస్ నుంచి ఒక్కరైనా ప్రాణాలు అర్పించారా?

### మణిపుర్ ఈ దేశంలో భాగం కాదా?

ఇప్పటి వరకు ప్రధాని 42 దేశాలు తిరిగారు.. కానీ మణిపుర్ వెళ్లడానికి మాత్రం మనసు రాలేదు. ఆ రాష్ట్ర అంశంపై ఒక్కసారి కూడా ఆయన పెదవి విప్పలేదు. రాహుల్‌గాంధీ, నేను మణిపుర్ వెళ్లాం.. మోదీ మాత్రం వెళ్లలేదు. మణిపుర్ ఈ దేశంలో భాగం కాదా? మణిపుర్ వాసులు భారతీయులు కాదా?సెక్యులర్, సోషలిస్టు పదాలను ఆర్ఎస్ఎస్, భాజపా, మోదీ, అమిత్‌షా సహా ఎవరూ రాజ్యాంగం నుంచి తొలగించలేరు. మోదీజీ.. ముందు దేశ ప్రజల బాధలు వినండి.. ఆ తర్వాత విదేశాల సంగతి చూడొచ్చు. అఖిలపక్ష సమావేశానికి ప్రధాని రాలేదు.. బిహార్ ఎన్నికల ప్రచారంలో ఆయన బిజీగా ఉన్నారు" అని ఖర్గే విమర్శించారు.

రాజ్యాంగం నుండి లౌకిక పదాన్ని తీసేయారని తాను చాలెంజ్ చేస్తున్నానని ఈ సందర్భంగా ఖర్గే ప్రకటించారు. సెక్యులర్ అనే పదం బీజేపీ ప్రణాళికలో రాసుకున్నారని వివరించారు. సెక్యులర్ అనే పదంతో మీకు ఇబ్బంది ఉంటే మీ పార్టీ ప్రణాళిక నుంచి తీసివేయాలని బీజేపీ అగ్రనేతలకు ఖర్గే బహిరంగ సవాల్ విసిరారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందంటే.. అది కార్యకర్తల కృషి ఫలితమేనని స్పష్టం చేశారు. రేవంత్, భట్టి, మంత్రులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారన్ని వివరించారు. కేసీఆర్, బీజేపీ కలిసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటున్నారన్నారు. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలను ఓడించారని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని గతంలో తాను చెప్పానని వివరించారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణలో 50కిపైగా కేంద్ర సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణకు ఈ 11 ఏళ్లలో ఏం ఇచ్చారంటూ ప్రధాని మోదీని ఈ సందర్భంగా ఖర్గే సూటిగా ప్రశ్నించారు.

## కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల గుండెల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

### ఫెక్ సర్వేల పేరిట బీఆర్ఎస్ నాయకులు ఎంత వరకు నాయ్యం

### యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సొంటం శశి కుమార్ గౌడ్



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శశి కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గం లో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని విద్యావేత్త అయిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గత తొమ్మిది సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా, ప్రస్తుతం ఎమ్మెల్యేగా కల్వకుర్తి నియోజకవర్గం అభివృదే ధ్యేయంగా రాత్రి, పగలు కాలుకు బల్పం కట్టుకొని ప్రజల కోసం శ్రమిస్తున్న నాయకుడని కొనియాడారు. కల్వకుర్తి నియోజక వర్గంలో ప్రజల నుంచి వస్తున్న ఆదరణను తట్టుకోలేక కొందరు బిఆర్ఎస్ నాయకులు కుట్రపూరితంగా ఎమ్మెల్యే పై పనిగట్టుకుని దుష్ప్రచారానికి దిగుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికైన నాటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల కోసం రూ. 600 కోట్ల నిధులును తీసుకొచ్చారని. మరో400 కోట్ల అభివృద్ధి పనుల కోసం నిధులు తీసుకొచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉండేలనే దృఢ సంకల్పంతో ఆరు మండలాల రెండు మున్సిపాలిటీల్లో విద్య, వైద్యం, ఉపాధి పరిశ్రమల కోసం, రోడ్ల మౌలిక వసతుల కల్పన కోసం ఎమ్మెల్యే అనిత్యం పరితపిస్తున్నాడని చెప్పారు. ఇటీవలనే నియోజకవర్గంలో తలకొండపల్లి మండలం లో రూ. 200కోట్ల నిధులు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో శంకుస్థాపన చేయించారని ఆయన గుర్తు చేశారు. కొందరు బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే చేస్తున్నా అభివృద్ధి చూస్తుంటే ఇక్కడ మాకు రాజకీయ భవిష్యత్తు ఉండదని గ్రహించిన బిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యేల పనితీరు పై సర్వే అంటూ ఫేక్ వార్తలును నియోజకవర్గంలో సామాజిక మాధ్యమంలో ప్రచారం చేస్తూ ఎమ్మెల్యే పై బురదజల్లే ప్రయత్నాలు ఆయన విమర్శించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పైన అసత్యాలు ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నేతలకు స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రజలు క్షేత్రస్థాయిలో ఓటు ద్వారానే బుద్ధి చెప్తారనిఅన్నారు.

## సంపాదకీయం

# సహకారం సమాజ అభివృద్ధికి మార్గం

ప్రపంచం నేడు అనేక సంఘర్షణల మధ్య సామాజిక సమగ్రత కోల్పోతున్న తరుణంలో, సమానత్వాన్ని, సమిష్టి ప్రయోజనాన్ని, సమాజ సంక్షేమాన్ని ప్రాతినిధ్యం వహించే వ్యవస్థ సహకార మొక దారి చూపుతుంది. ప్రతి సంవత్సరం జూలై మొదటి శనివారం రోజున ప్రపంచ మంతటా అంతర్జాతీయ సహకార దినోత్సవం జరుపు కుంటారు. ఈ సంవత్సరం, 2025లో, జూలై 5న ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతోంది. ఇది కేవలం ఒక ఉత్సవం కాదు%ౌ% సహకార భావనను మరింత విస్తరించేందుకు, సామాజిక భద్రతకు, ఆర్థిక సమానత్వానికి మార్గదర్శకంగా నిలిచే రోజుగా భావించాలి. సహకార భావనకు వాస్తవంగా భారతీయ సమాజంలో చక్కటి ఆదర్శాలున్నాయి. ఉమ్మడి వ్యవస్థలు, గ్రామ సభల సహకార జీవన విధానం, సహపంక్తి భోజనాలు, కలిసికట్టుగా వ్యవసాయం ూ ఇవన్నీ ప్రాచీన భారత సహకార మౌలిక భావనలే. ఆధునిక సహకార ఉద్యమం మాత్రం 19వ శతాబ్దంలో ఇంగ్లాండ్‌లో జన్మించింది. 1844లో రోచ్డేల్ పట్టణంలో పలువురు కార్మికులు కలిసి ఏర్పాటు చేసిన "రోచ్డేల్ సొసైటీ ఆఫ్ ఈక్విటబుల్ పైనీర్స్" ఆధునిక సహకార ఉద్యమానికి పునాది వేసింది. వారు ప్రవేశ పెట్టిన ప్రజాస్వామిక నియంత్రణ, స్వచ్ఛంద సభ్యత్వం, లాభాల సమాన పంపిణీ, శిక్షణ, విద్య వంటి సూత్రాలు నేటి సహకార విధానాలకు మార్గదర్శక మయ్యాయి. ప్రపంచ స్థాయిలో సహకారాల సమన్వయానికి ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ అలయన్స్ అనే సంస్థ 1895లో ఏర్పడింది. ఇది ప్రస్తుతం 110 కంటే ఎక్కువ దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రపంచ సహకార వేదిక. ×జూ, ఐక్యరాజ్య సమితి సంయుక్తంగా 1995లో ప్రారంభించిన అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై మొదటి శనివారానికి కేటాయించింది. వాస్తవానికి ప్రపంచం లోని విపత్తుల సమయంలో, సహకార సంస్థలు తమ సభ్యులకు ఆర్థిక, మానసిక, వృత్తి పరంగా అండగా నిలిచిన ఉదాహరణలు అనేకం. భారత దేశంలో సహకార భావన వ్యవస్థీకృతంగా 1904లో బ్రిటిష్ ప్రభుత్వం రూపొందించిన సహకార క్రెడిట్ సంఘాల చట్టంతో ప్రారంభమైంది. తర్వాత 1912, 1969, 2002లో అనేక చట్టాలు రూపు దిద్దు కున్నాయి. స్వాతంత్ర్యానంతరం సహకార ఉద్యమానికి కొత్త ఊపొచ్చింది. గ్రామీణ వ్యవసాయ అభివృద్ధికి, ప్రజల ఆర్థిక స్వావలంబనకు ఇది కేంద్ర బిందువుగా నిలిచింది. 1954లో భారత ప్రభుత్వం సహకారాలను అభివృద్ధికి కీలక పునాది చేసుకోవాలని నినాదించింది. 1991 తర్వాత ఉదారీకరణ వల్ల కొన్ని సహకార సంస్థలు వెనకబడ్డా.. నేటికీ ఈ వ్యవస్థ ఎంతో మంది చిన్న రైతులకు, కార్మికులకు, మహిళలకు, గృహనిర్మాణ సంఘాలకు మార్గదర్శకంగా నిలుస్తోంది. సహకార ఉద్యమానికి శాశ్వత గుర్తింపు నిచ్చిన మహానుభావుడు డాక్టర్ వర్గీస్ కురియన్. ఆయనే భారత పాల విప్లవానికి శిల్పి. అమూల్ అనే గుజరాత్ పాల సహకారాన్ని స్థాపించి దేశ వ్యాప్తంగా లక్షలాది గోరక్షక రైతులను ఆర్థికంగా నిలబెట్టాడు. భారత్‌ను ప్రపంచ అగ్ర పాల ఉత్పత్తి దేశంగా తీర్చిదిద్దాడు. ఆయన చూపించిన సహకార నమూనా వ్యవసాయం, డెయిరీ రంగాల లోనే కాదు, గ్రామీణ అభివృద్ధి లోనూ ఆదర్శంగా నిలిచింది. లాభం కోసం కాదు, సభ్యుల సంక్షేమం కోసం సాగే కార్యకలాపాలే అసలైన సహకార లక్ష్యంగా ఆయన విశ్వసించాడు. ఇక ప్రాంతీయ స్థాయిలోనూ సహకార విజయాల కోసము ఎన్నో ఉదాహరణలు చెప్పుకోవచ్చు. మహారాష్ట్రలోని షుగర్ కోఆపరేటివ్‌లు గ్రామీణ ఆదాయాన్ని పెంచే వనరులుగా మారాయి. గుజరాత్‌లో అమూల్, బనాస్కాంతా, మేహసానా డెయిరీలు ప్రపంచ స్థాయిలో నిలిచాయి. కేరళలో "కుడుంబశ్రీ" సహకార వేదికలుగా మహిళా సాధికారతకు మార్గం చూపుతున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విజయ డెయిరీ, తిరుమల డెయిరీ సహకార డెయిరీలు రైతుల పక్షంగా నిలుస్తున్నాయి. అలాగే గ్రామీణ బ్యాంకింగ్, పాడి పరిశ్రమ, గృహ నిర్మాణ సహకారాలు వేలాది కుటుంబాలకు జీవనాధారం అయ్యాయి. ప్రపంచ వ్యాప్తంగా 3 మిలియన్లకు పైగా సహకార సంస్థలు ఉన్నాయంటేనే వాటి ప్రభావాన్ని అంచనా వేసుకోవచ్చు. ఇవి 12 కోట్ల మందికి పైగా ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నాయి. భారత్‌లో 8 లక్షలకు పైగా సహకార సంస్థలు, 30 కోట్లకు పైగా సభ్యులతో ఈ రంగం భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచింది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా సహకార బ్యాంకులు, గృహనిర్మాణ సంఘాలు, మార్కెటింగ్ సహకార సంస్థలు – ఇవన్నీ సామూహిక శక్తిని ఎలా ప్రదర్శించగలవో చూపిస్తున్నాయి. 2021లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సహకార మంత్రిత్వ శాఖ ఈ రంగాన్ని మరింత బలోపేతం చేస్తోంది. దీని ద్వారా సహకార సంఘాల మధ్య సమన్వయం, పారదర్శకత, నూతన పునరాగమనం సాధ్యమవుతోంది. సహకార రంగంలో డిజిటల్ పరిష్కారాలు, నూతన ప్రణాళికలు అమలవుతున్నాయి. ముఖ్యంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను మల్టీ–సర్వీస్ సెంటర్లుగా అభివృద్ధి చేయడం, ఉత్పత్తి–వితరణలో వాటి పాత్ర పెంపు వంటి కార్యక్రమాలు సాగుతున్నాయి. వ్యక్తిగత ప్రయోజనం కన్నా సమిష్టి ప్రయోజనం గొప్పదని ఈ దినోత్సవం మనకు గుర్తుచేస్తుంది. సహకార సంస్థలు మనకు నేర్పిన పాఠం – నమ్మకం, సమానత్వం, పరస్పర సాయంతో ముందుకు సాగటం. ఈ విలువలను మన జీవితాల్లో పాటించి, సహకార ఉద్యమాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన అవసరం నేడు మరింత ఎక్కువగా ఉంది. సహకారం అనేది కేవలం సంస్థ వ్యవస్థ మాత్రమే కాదు – అది జీవన పద్ధతి. మనం జీవన విధానాన్ని మార్చు కుంటేనే సమాజంలో స్థిరత్వం, సమానత్వం, సాధికారత సాధ్యం అవుతుంది. జూలై 5న జరుపుకునే అంతర్జాతీయ సహకార దినోత్సవం మనకు ఓ మార్గదర్శకం. ఇది మనకు సామూహిక శక్తిని గుర్తు చేస్తుంది. సమాన హక్కులు, నైతిక విలువలు, ప్రజా పాలన, ఆత్మనిర్భరత అనే లక్ష్యాలవైపు మన ప్రయాణాన్ని మళ్లిస్తుంది. సహకారం అనేది సమాజాన్ని అంధకారం నుంచి వెలుగులోకి తీసుకెళ్లే శక్తివంతమైన సాధనం. ఈ దినోత్సవం సందేశం ూ "ఒక్కడే కాదు%ౌ% పలువురు కలిసినప్పుడు మార్పు సాధ్యం.. సహకారమే శాశ్వత అభివృద్ధికి మార్గం".

# సేవానిరతికి ప్రతిరూపం కంచర్ల సుగుణమణి

భారతదేశ చరిత్రలో మహిళా నేతలు పోషించిన పాత్ర విశిష్టమైనది. సంఘ సేవ చేసేవారు ఎంతో మంది ఉండవచ్చు. కాని సంఘ సేవే పరమావధి గా తమ జీవితాలను అంకితం చేసే వారు బహు అరుదుగా వుంటారు. అలాంటి త్యాగ మూర్తులలో అగ్ర భాగాన నిలుస్తారు కంచర్ల సుగుణమణి. ఆమె ప్రముఖ సంఘ సేవకురాలు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ కు అసలు సిసలైన అనుచరురాలిగా ఆమె సుప్రసిద్ధురాలు. ఆమె 1919, నవంబర్ 27వ తేదీన కాకినాడలో గురుజు వెంకటస్వామి, సూర్యనారాయణమ్మ దంపతులకు జన్మించారు. ఆ రోజులలోనే ఈమె మగపిల్లలతో సమానంగా మహారాజా కాలేజీలో డిగ్రీ చదివారు. చిన్నప్పటినుండి మంచి వాతావరణంలో పెరగడంవల్ల ఆమెకు సేవాభావం అలవడింది. ఆమె వివాహం గాంధేయవాది కంచర్ల భూషణంతో జరిగింది. ఆ రోజుల్లోనే కట్నకానుకలు వద్దని, చదువు, సంస్కారం వున్న అమ్మాయి కావాలని కంచర్ల భూషణం ఆమెను వివాహం చేసుకున్నారు. ఆమె చదువుకునే రోజులలోనే భూకంపాలు, వరదలు, ఉప్పెనలు వచ్చినప్పుడు, ఇంటింటికీ వెళ్ళి విరాళాలు సేకరించి కాలేజీ యాజమాన్యానికి అప్పగించారు. తనలోని తపనను అక్షరాలతో పొదిగి గృహలక్ష్మి, భారతి వంటి పత్రికలకు వ్యాసాలు వ్రాసింది. స్త్రీ జనోద్ధరణ కోసం 1937లో లిటిల్ లేడీస్ ఆఫ్ బృందావన్ అనే సంస్థ ప్రారంభించారు. భర్త ఉద్యోగరీత్యా ఈమె ఢిల్లీ వెళ్ళారు. ఆకాశవాణిలో ఆమె తొలి తెలుగు ప్రసంగం ఢిల్లీ నుండి ప్రసారమయింది. 1944 సంవత్సరంలో భర్తకు బదిలీ కావడంతో మద్రాసుకు మకాం మార్చారు. భర్త ప్రోత్సాహంతో, ఆమె దుర్గాబాయమ్మను సందర్శించి ఆమెతో పాటుగా సేవ చెయ్యాలనే ఆకాంక్షను వెలిబుచ్చారు. దుర్గాబాయమ్మ దానికంగీకరించి ఆమెకు "ఆంధ్రమహిళ" పత్రిక పూర్తి బాధ్యతను అప్పగించింది. మద్రాసులో ఆమెకు బులుసు సాంబమూర్తి, భోగరాజు పట్టాభి సీతారామయ్య, టంగుటూరి ప్రకాశం పంతులు మొదలైన ప్రముఖుల సాంగత్యంతో ఆమె ఎన్నో విషయాలు తెలుసు కోగలిగారు. దుర్గాబాయమ్మ గారితో కలిసి "కస్తూరిబా నిధి"కి విరాళాలు ఒక సంవత్సరంలో 6 లక్షలు ప్రోగు చేశారు. ఆ రోజుల్లో 6 లక్షలంటే సామాన్యం కాదు. మహాత్మాగాంధి ఆజ్ఞ ప్రకారం దుర్గాబాయమ్మతో కలసి ఆ నిధితో ఆమె రాష్ట్రమంతా పర్యటించి, "కస్తూరిబా సేవా సంఘాలు" స్థాపించి అనుభవజ్ఞులైన సేవికలను ఏర్పాటు చేశారు. ఈనాటికీ అవి నిర్విరామంగా సేవలు చేస్తున్నాయంటే వాటి వెనుక ఆమె కృషి ఎంతో ఉంది. భర్త ఉద్యోగరీత్యా అరకు వెళ్ళినప్పుడు అక్కడి గిరిజనుల పూరిళు ్ళ, ఆహారం, భాష, కట్టుబాట్లు విచిత్రంగా వుండటం ఆమె గమనించారు. అక్కడి అనారోగ్యాలూ, విష జ్వరాలూ, కొండదేవతలకిచ్చే నరబలులు, జంతు బలులూ చూసి చలించి పోయి, మద్రాసులోని స్త్రీ శిశు సంక్షేమ అధికారి పారిజాతం నాయుడికి లేఖ రాశారు. ఆమె సహకారంతో ఒక సంక్షేమ కేంద్రాన్ని స్థాపించి, తమ కాలనీలోని స్త్రీల సహకారంతో పిల్లలకు చదువు, ఆటపాటలు, కుట్లు, పారిశుధ్యం నేర్పుతూ సుగుణమణి ఐదు సంవత్సరాలు వారికి సేవ చేశారు. ఇప్పటికీ అక్కడ ఆ కేంద్రంలో స్త్రీలకు,



పిల్లలకు చదువు, వృత్తివిద్యలు, ఆరోగ్య సూత్రాలు నేర్పుతున్నారు. 1944 నుంచీ ఆలిండియా రేడియోలోనూ, టి.వి. వచ్చిన తరువాత అన్ని ఛానల్స్‌లోను ఎన్నో స్త్రీల సమస్యల గురించి తన నిశ్చితాభిప్రాయాలను వెలిబుచ్చు తూనే ఉండేవారు. శిశువుల నుంచీ వృద్ధుల దాకా స్త్రీలను ఆదుకోవాలనే ఆశయంతో సుందర్ నగర్‌లో వృద్ధాశ్రమం ఏర్పాటు చేశారు. ఆమె దుర్గాబాయమ్మ కోరిక మేరకు 1957 అక్టోబరులో హైదరాబాదు వచ్చి స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారు. "ఆంధ్ర మహిళాసభ" హైదరాబాద్ శాఖను అప్పటి రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ ప్రారంభించారు. అప్పుడు విద్యానగర్‌లో ప్రారంభించిన "ఆంధ్ర మహిళాసభ" మెటర్నిటీ హాస్పిటల్, హేండీక్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్, హైస్కూల్, హాస్టల్, అసెంబ్లీహాల్ లతో నిండిపోతే, ఉస్మానియా యూనివర్సిటీలో కూడా స్థలం తీసుకుని ఆర్ట్స్, సైన్స్, లా కాలేజీలు, కంప్యూటర్ కోర్స్, సంగీతం క్లాసులు, లిటరసీ భవన్, గాంధీభవన్, హాస్టల్, వికలాంగుల స్కూలు, ఫిజియోథెరపీ, నర్సింగు హాస్టల్ అలా ఎన్నో ఏర్పాటు చేశారు. 260 మంది పిల్లలు ఎన్నో వృత్తి విద్యలు నేర్చుకుంటున్నారు. "ఆంధ్ర మహిళాసభ" పెట్టిన కొత్తలో దుర్గాబాయమ్మతో కలిసి ఆమె ఇంటింటికీ తిరిగి బేడా, పావలా కూడా విరాళాలుగా సేకరించింది. అలా మొదలైన సేవ మరణించే వరకూ లక్షలలో విరాళాలు సేకరిస్తూ "ఆంధ్రమహిళాసభ"ను శాఖోప శాఖలుగా విస్తరిస్తూ, కొన్ని శాఖలకు కార్యదర్శిగా, సలహాదారుగా సేవలు చేస్తూ, 6 ఏళ్ళు అధ్యక్షురాలిగా సమర్ధ వంతంగా ఆ పదవిని నిర్వహించారు. దుర్గాబాయమ్మ మరణించాక 'ఆంధ్ర మహిళాసభ' పూర్తి బాధ్యతలను చేపట్టారు. ట్రస్ట్ బోర్డ్‌కి మరణించే వరకు తన సహాయ సహకారాలను అందించారు. ఆమె ఆధ్వర్యంలో దుర్గాబాయమ్మ సెంటినరీ సెలబ్రేషన్స్ చాలా ఘనంగా జరిగింది. మద్రాసు, హైదరాబాద్‌ల లోనే కాకుండా, కర్నూలు, సంగారెడ్డి, మహబూబ్ నగర్, ఇబ్రహీంపట్నం లలో కూడా ఆంధ్ర మహిళాసభ ఎంతో కృషి చేస్తున్నది. ఎడల్ట్ ఎడ్యుకేషన్ రూరల్ ఏరియాలలో లిటరసీ హౌస్ దక్షిణ భారతంలో "ఆంధ్ర మహిళాసభ"లో మాత్రమే వున్నది. వాలంటరీ సెక్టార్‌లో కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ ఇచ్చే మొదటి సంస్థ యిదే. ఇన్ని సంస్థలు దుర్గాబాయమ్మ తదనంతరం కూడా అంత ఘనంగానూ నడుస్తున్నా యంటే, అది ఆమె ఓర్పు, నేర్పు, సహనం, సమయపాలనల వల్లనే. "ఆంధ్ర మహిళ" పత్రిక పూర్తి బాధ్యత సుగుణమణి తీసుకున్నారు. అందులో కనుపర్తి వరలక్ష్మమ్మ, ఆచంట రుక్మిణమ్మ, కాంచనపల్లి కనకాంబ మొదలైన ఆనాటి ప్రముఖ రచయిత్రుల వ్యాసాలను ప్రచురించటమే కాదు, తనూ స్వయంగా వ్రాసి పత్రికను తీర్చిదిద్దారు. ప్రూఫులు దిద్దటం దగ్గరనుంచీ, స్టాంపులు అంటించి నడిచివెళ్ళి పోస్ట్ చెయ్యటం దాకా అన్ని బాధ్యతలూ ఈమే నిర్వర్తించే వారు. అటు 'ఆంధ్ర మహిళాసభ'లో స్త్రీ సంక్షేమంతో పాటుగా, యిటు 'బాలానంద సంఘం'లో శిశుబాలల సంక్షేమానికీ ఆమె అంకితమైనారు. 'బాలానంద సంఘం'లో మొదటి నుంచే ఉపాధ్యక్షురాలిగా ఆమె ఎంతో సేవ చేశారు. రేడియో అన్నయ్య న్యాయపతి రాఘవరావు, అక్కయ్య న్యాయపతి కామేశ్వరి దంపతులకు ఆమె ఎంతో ఆత్మీయురాలు. న్యాయపతి రాఘవరావు చనిపోయి తరువాత 1984 నుండి ఆమె బాలానంద సంఘం అధ్యక్షురాలిగా పనిచేసింది. ఆమె ఆధ్వర్యంలో "ఆంధ్ర బాలానంద సంఘం" 1990 సంవత్స రంలో స్వర్ణోత్సవాలను దిగ్విజయంగా జరుపుకున్నది. ప్రజా జీవితంలో ఎన్నో పదవులు ఆమెను వరించాయి. ఆంధ్ర మహిళా సభ కార్యదర్శి/సలహాదారు/ అధ్యక్షురా లుగా, ఆంధ్ర బాలానంద సంఘం ఉపాధ్యక్షురాలు/ అధ్యక్షురా లుగా, మద్రాస్ రాష్ట్ర సొసైటీ అడ్వయిజరీ బోర్డు సభ్యురాలుగా, వికలాంగుల సలహాబోర్డు సభ్యురాలుగా, కస్తూర్బా గాంధీ సేవాసంఘం ఉమెన్ కమిటీ కార్యదర్శిగా, శారదా సంఘం ఆంధ్రప్రదేశ్ ఛైర్‌పర్సన్ గా, ఉమ్మడి ఏపీ కార్మిక సంక్షేమ సలహా కమిటీ సభ్యురాలుగా వివిధ పదవులు చేపట్టి సేవలు అందించారు. 1991లో: ఛైల్డ్ వెల్ఫేర్‌కి గాను నేషనల్ అవార్డు అప్పటి ప్రెసిడెంట్ చేతుల మీదుగా, 1991లో శిరోమణి ఇన్‌స్టిట్యూట్, న్యూఢిల్లీ వారి చేత వికాసశ్రీ అవార్డు 1993 లో భరతముని కళా అవార్డు, 1994లో రాజీవ్‌రత్న నేషనల్ అవార్డు, 2000లో మిలీనియమ్ అవార్డు, 200లో రామకృష్ణ మఠ్ ద్వారా లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డు, 2001లో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా హైదరాబాద్ పెరల్ సిటీ జూనియర్ ఛాంబర్ వారిచె హైదరాబాద్ పెరల్ అవార్డు, 2002లో గాంధీగారి మనుమరాలు, తారాగాంధీ చటర్జీ ద్వారా సర్వోదయా సంస్థ అవార్డు, 2005లో రామినేని ఫౌండేషన్ విశేష పురస్కారం, కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ ఉత్తమ సంఘసేవకురాలు పురస్కారం, దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ అవార్డు, ఇందిరా ప్రియదర్శిని ప్రతిభా అవార్డు తదితర పురస్కారాలు, సన్మానాలు పొందారు. ఆమె తన 99వ యేట 2017, జూలై 5వ తేదీ బుధవారం హైదరాబాదులో మరణించారు.

# జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి

ప్రతిష్టాత్మకమైన జ్ఞానపీఠ్ అవార్డు పొందిన మూడో తెలుగు రచయిత రావూరి భరద్వాజ. ఆయన కన్నా ముందు ఈ అవార్డు కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు, డాక్టర్ సి. నారాయణరెడ్డికి ఈ అవార్డు లభించింది. భరద్వాజ 2011లో త్రిపురనేని గోపీచంద్ పురస్కారాన్ని, 2009లో లోక్‌నాయక్ ఫౌండేషన్ సాహిత్య పురస్కారాన్ని, 2012లో జ్ఞానపీఠ పురస్కారాన్ని అందుకున్నారు. రావూరి భరద్వాజ (జూలై 5, 1927 – (అక్టోబరు 18, 2013) తెలుగు లఘు కథా రచయిత, నవలా రచయిత, రేడియోలో రచయితగా పేరు తెచ్చుకున్నారు. గొప్ప భావుకుడైన తెలుగు కవి, రచయిత. రావూరి భరద్వాజ 37 కథా సంపుటాలు, 17 నవలలు, 6 బాలల మినీ నవలలు, 5 బాలల కథా సంపుటాలు, 3 వ్యాస, ఆత్మకథా సంపుటాలు, 8 నాటికలు, ఐదు రేడియో కథానికలు రచించారు. ఈయన బాల సాహిత్యంలో కూడా విశేషకృషి సలిపాడు. సినీ పరిశ్రమలో తెరవెనుక జీవితాన్ని కళ్లకు కట్టినట్టు చిత్రీకరించిన పాకుడు రాళ్ళు నవల భరద్వాజ యొక్క ఉత్కృష్ట రచనగా పరిగణింప బడుతుంది. ఈయన రచనలలో జీవన సమరం మరో ప్రముఖ రచన. తెలుగు రచనా ప్రపంచంలో వినూత్న సాహితీ ప్రక్రియకు శ్రీకారం చుట్టిన ఘనుడాయన. ఆడంబరాలు లేని సాధారణ జీవితం ఆయనది. భరద్వాజకు దిగువ మధ్యతరగతి, పేదప్రజల భాషపై గట్టిపట్టు ఉంది. ఒక బీద కుటుంబంలో జన్మించిన భరద్వాజ కేవలం ఉన్నత పాఠశాల స్థాయి వరకే చదువుకున్నారు. ఆ తరువాత కాయకష్టం చేసే జీవితాన్ని ప్రారంభించారు. చిన్నతనంలో పొలాల్లో గడిపిన భరద్వాజ వ్యవసాయ కూలీల కఠినమైన జీవన పరిస్థితులను గమనించే వారు. అప్పుడే పల్లె ప్రజల భాష, యాస, ఆవేశాలు, ఆలోచనలు, కోపాలు, తాపాలు గమనించిన భరద్వాజ ఆ అనుభవాలను తర్వాత కాలంలో తన రచనలలో నిజమైన పల్లె వాతావరణాన్ని సృష్టించడానికి ఉపయోగించుకున్నారు. 2013 అక్టోబరు 18న రావూరి భరద్వాజ తిరిగిరాని లోకాలకు తరలి వెళ్ళారు. రావూరి 1927 జూలై 5వ తేదీన కృష్ణా జిల్లా లోని నందిగామ తాలూకా కంచికచర్ల సమీపం లోని మోగులూరు (నాటి హైదరాబాదు సంస్థానంలోని) గ్రామంలో రావూరి కోటయ్య, మల్లికాంబ దంపతులకు జన్మించారు. ఆయన విద్యాభ్యాసం 8వ తరగతి వరకే సాగింది. తొలి నాళ్ళలో రావూరి భరద్వాజపై చలం ప్రభావం



ఎక్కువగా ఉండేది. యుక్త వయసులోనే తెనాలిచేరి అక్కడ ఒక ప్రెస్సులో పనిచేయటం ప్రారంభించారు. 1946లో నెల్లూరులోని జమీన్ రైతు వారపత్రిక సంపాదక వర్గంలో చేరారు. 1948లో దీనబంధు వారపత్రికకు బాధ్యులుగా ఉన్నారు. జ్యోతి,సమీక్ష, అభిసారిక, చిత్రసీమ, సినిమా, యువ పత్రికల్లో 1959వరకు కొన్నాళ్ళు ఫౌంటెన్ పెన్నుల కంపెనీలో సేల్స్‌మన్‌గా పని చేశారు. అక్కడ యజమాని అమానుష త్వాన్ని భరించలేక రాజీనామా చేసి కొన్నాళ్ళపాటు ఖాళీగా ఉన్నారు. ఆ తర్వాత హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో 1959లో ప్రూఫ్ రీడింగ్ కళాకారునిగా చేరి చివరకు 1987లో ప్రసంగ కార్యక్రమాల ప్రయోక్తగా పదవీ విరమణ చేశారు. రావూరి భరధ్వాజ గురించి చాలాకాలం పరిశోధన చేసి, రచనల గురించి సమగ్రమైన పరిశీలన చేసిన బొగ్గుల శ్రీనివాస్ ప్రకారం భరధ్వాజ సుమారు 187 పైగా పుస్తకాలను వెలువరించారు, 500 పైగా కథలను 37 సంకలనాలుగా, 19 నవలలు, 10 నాటకాలు వ్రాశారు. భరద్వాజ తన తొలి కథ ఒకప్పుడును 16 ఏళ్ల ప్రాయంలో వ్రాశారు. ఇది జానపద శైలిలోసాగే కథ. భరద్వాజపై చలం ప్రభావం మెండుగా ఉంది. చలాన్ని అనుకరిస్తూ ఈయన అనేక సెక్సు కథలు వ్రాశారు. త్వరలోనే సెక్సు కథలు వ్రాయటంలో అందెవేసిన చెయ్యి అనిపించుకు న్నారు. అనేక పత్రికలు ఆ వ్యాసంగంలో ఈయన్ను ప్రోత్స హించాయి. ఏ మాత్రం సంకోచం, జంకు లేకుండా జీవనోపా ధికై ఆయన అనేక కథలు వ్రాశారు. 1983లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును పొందారు. నాలోని నీవు, అంతరంగిణి, ఒక ఏకాంతం, ఒకింత వేకువ కోసం వంటి కవితా సంకలనాలు రచించారు. భరద్వాజ రచించిన కౌముది, హిందీ, గుజరాతీ భాషల్లోకి అనువాదమైంది. ఆత్మగతం, బానుమతి, దూరపు కొండలు, జీవనాడి, మనోరత్నం, నీరు లేని నది, సశేషం, స్వప్న సీమలు, స్వర్ణ మంజరి వంటి 11 నాటకాలు రచించారు. బాల సాహిత్యానికి సంబంధించి 33 పుస్తకాలు రచించారు. పిల్లల కోసం ఏడు నవలలు రాశారు. విచిత్రమైన మానవ భావోద్వేగాలే ప్రధానాంశాలుగా కథలు వ్రాసే భరద్వాజ శైలి సరళమైనది. పాత్ర చిత్రీకరణలో, ఒక సన్నివేశాన్ని పరిచయం చేయటంలో రావూరి భరద్వాజకు ఉన్న ప్రజ్ఞ అద్భుతమైనది. రావూరి భరద్వాజ పేరు ప్రఖ్యాతులు తెచ్చిన రచనల్లో ముఖ్యమైనది, చలనచిత్ర పరిశ్రమను వస్తువుగా చేసుకొని తెలుగులో వెలువడిన మొట్ట మొదటి నవల పాకుడు రాళ్లు. భరద్వాజ దీనికి మాయ జలతారు అని నామకరణం చేశారు. అయితే శీలా వీర్రాజు పాకుడురాళ్లు అనే పేరు పెట్టాడు. మల్లంపల్లి సోమశేఖర శర్మ, ముదిగొండ సుబ్రహ్మణ్య శర్మల ప్రోత్సాహంతో రావూరి భరద్వాజ తాను అంతకు ముందే రాసిన 'పాలపుంత' అనే ఓ పెద్ద కథని పాకుడురాళ్లు నవలగా రాశారు. మూడు సంవత్సరాల పాటు కృష్ణా పత్రికలో ధారా వాహికగా వెలువడిన పాకుడురాళ్లు నవలపై శ్రీకృష్ణదేవ రాయ, శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయాల్లో పరిశోధనలు జరగడం విశేషం. రావూరి భరద్వాజకు 1980లో ఆంధ్ర విశ్వ విద్యాల యం, 1987లో జవర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాల యం, 1991లో నాగార్జున విశ్వ విద్యాలయం గౌర్రవ డాక్టరే ట్లు ప్రదానం చేసి గౌరవించాయి. 1980లో కళాప్రపూర్ణ – ఆంధ్ర విశ్వవిద్యాలయం,1983లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం, 1985లో సోవియట్ భూమి నెహ్రూ పురస్కారం ఇనుక తెర వెనకకు లభించింది. 1987లో రాజాలక్ష్మీ ఫౌండేషన్ అవార్డు,1987లో తెలుగు కళాసమితి కె.వి.రావు, జ్యోతిరావు అవార్డు, 1997లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాహిత్యలో విశిష్ట పురస్కారం, 2007లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళారత్న అవార్డు, 2008లో లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారం, (వినూత్న సాహితీ ప్రక్రియ కల్పించినందుకు, డిసెంబరు 4 వ తేదీన ప్రకటించారు), 2011లో కేంద్ర సాహిత్య అకాడమీ, వంగూరి ఫౌండేషన్, గోపీచంద్ జాతీయ సాహిత్య పురస్కారాలు లభించాయి. 2012లో జ్ఞానపీఠ అవార్డు తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన బహుముఖమైన కృషికి దక్కింది.

# ప్రాణాంతకంగా మారిన గుంతల రోడ్డు






**- బిట్టుపల్లి - గద్ధలపల్లి గ్రామాల మార్గ మధ్యలో రోడ్డు పై భారీ గుంతలు**

**అగ్నిధార న్యూస్ మంథని :** కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి పల్లె నుండి సమీప మండల కేంద్రాలకు జిల్లా కేంద్రాలను కలుపుతూ బిటీ రోడ్లను వేస్తూ ప్రజలకు సురక్షితమైన రోడ్డు మార్గాలను వేల కోట్ల రూపాయల వరకు ఈ రోడ్డు నిర్మాణాల కొరకు ఖర్చు చేసిన అక్కడక్కడ అధికారుల నిర్లక్ష్యం వల్ల స్థానిక ప్రజలు ఇంకా ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతూనే ఉన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని మండల కేంద్రం నుండి ఎక్లాస్ పూర్ గ్రామం మీదుగా ఖమ్మంపల్లి ముత్తారం మండలం భూపాల పల్లి జిల్లాలోని మలహర్ రావు మండల కేంద్రాలకు వెళ్ళే రోడ్డు మార్గంలో బుదవారం రాత్రి ఖమ్మంపల్లి నుండి మంథని వైపుగా బైక్ పై ఒక వ్యక్తి వెళ్ళే సమయంలో బిట్టుపల్లి - గద్దలపల్లి గ్రామాల మార్గ మధ్యలో భారీ గుంతలు ఏర్పడి ఉండటం గమనించక పోవడం వలన బైక్ అదుపు తప్పి పడిపోవగా వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా బైక్ ముందటి కొద్ది భాగం పాడైపోయింది. ఈ ఒక్క ప్రమాదమే కాకుండా ప్రతి రోజూ భారీ వాహనాల రాకపోకలు సాగుతుండటం వలన ద్విచక్ర వాహనం, ఆటోలు కారు ప్రయాణికులు ఈ పెద్ద పెద్ద గుంతల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రయాణిస్తున్నామని సంబంధిత అర్ అండ్ బీ అధికారులు వెంటనే గుంతలను పూడ్చించి ప్రయాణికులు ప్రమాద బారిన పడకుండా చూడాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఇద్దరిని బలిగొన్న దోషికి 2 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష

**- విదించిన అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్ట్, గోదావరిఖని**
**- 4 సంవత్సరాల 6 నెలల కాలానికి తుది తీర్పు**
**- ధోషికి శిక్ష పడటంలో కృషి చేసిన పోలీస్ అధికారులకు , సిబ్బంది కి అభినందనలు**
**- రామగుండం సీపి అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ , పెద్దపల్లి డిసిపి కర్ణాకర్, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్**



**అగ్నిధార న్యూస్ మంథని :**మద్యం త్రాగిన మైకంలో ఇసుక లారీని అతి వేగముగా, అజాగ్రతగా నడిపి ఇద్దరు వ్యక్తుల మరణాలకు కారణమైన పడాల శ్రీధర్ అనే వ్యక్తికి 2 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష రూ.2000/- జరిమాన విదించిన అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్ట్, గోదావరిఖని న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాస రావు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జిల్లా మంథని పోలీసు స్టేషన్ పరిధిలో 14-11-2021 రోజు ఉదయం 9-40 గంటల సమయంలో మంథని మండలం బిట్టుపల్లి గ్రామానికి చెందిన చిలువేరి గట్టయ్య దర్గుల రాయమల్లు గ్రామం: గద్దలపల్లి (ధర్మారం) ఇద్దరు కలసి బిట్టుపల్లి గ్రామ శివారులో పొలం వద్ద రోడ్డు ప్రక్కన హర్వేస్టర్ తో పొలంను కోపించడం కోసం నిలబడి ఉండగా మంథని నుండి ఖమ్మంపల్లి వైపు వెళ్ళుతున్న 1626 నెంబర్ గల ఇసుక లారీ డీ కొట్టగా చిలువేరి గట్టయ్య కు బలమైన రక్తగాయలు అయి అక్కడికక్కడే మరణించగా అలాగే ధర్గుల రాజమల్లును ఆసుపత్రికి తీసుకొని వెళ్ళుతుండగా మార్గమద్యలో తీవ్రమైన రక్త గాయాల వలన మరణించారు. ఈ ప్రమాదం పై స్థానిక పోలీస్ స్టేషన్ లో భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన పడాల శ్రీధర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని చిలివేరు సతీష్ ఎస్/ఓ గట్టయ్య మంథని పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ పి. చంద్ర కుమార్ కేసు నెంబర్ 266/2021, 304- సెక్షన్ క్రింద కేసు నమోదు చేయగా అప్పటి సి.ఐ జి.సతీష్ కేసును దర్యాప్తు చేసి ఛార్జ్ షీట్ ను కోర్టులో దాఖలు చేయడం జరిగింది. అనంతరం సాక్షులను అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్ట్, గోదావరిఖని లో ప్రవేశపెట్టగా అడిషనల్ జిల్లా సెషన్స్ కోర్టు గోదావరిఖని గౌరవ న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు సాక్షులను విచారించగా నేరం రుజువు అయినందున 04. 07.2025 శుక్రవారం రోజున నేరస్తుడు అయిన పడాల శ్రీధర్ కు 2 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష జరిమాన రూ.2000/- విదించడం జరిగింది. సాక్షు లను ప్రవేశపెట్టి, నేరస్తునికి శిక్ష పడటంలో కృషిచేసిన మంథని సి.ఐ బి.రాజు, ఎస్ఐ డి. రమేష్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల రాములు, కోర్టు లైజన్ ఆఫీసర్ హెడ్ కాన్స్టేబుల్ కొత్తకొండ శంకర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు కే. బాలకృష్ణ,ఆర్. సురేందర్ లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పెద్దపల్లి డిసిపి కర్ణాకర్, గోదావరిఖని ఏసిపి. ఎం. రమేష్ అభినందించారు.

# సుస్థిర మైనింగ్ విధానాల అమలుపై ప్రత్యేక దృష్టి

**బాధ్యతయుత మైనింగ్ ప్రక్రియను నిర్వహించాలి**
**మూసిన గనులను ప్రజోపయోగంగా ప్రకృతివనంగా తీర్చిదిద్దాలి**
**కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ ,(రామగుండం ):** వికసిత్ భారత్ లో భాగంగా దేశంలోని వివిధ ఖనిజ పరిశ్రమలు తమ ఉత్పత్తులు పెంచాల్సిన అవసరం ఉందని కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం హైదరాబాద్ లో వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ సంస్థ,కేంద్ర బొగ్గు,గనుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణహిత,బాధ్యతాయుత మైనింగ్ అనే అంశంపై అంతర్జాతీయ స్థాయి మైనింగ్ సదస్సులో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు.ఈ సదస్సుకు దేశంలోని పబ్లిక్ సెక్టార్లో పనిచేస్తున్న మైనింగ్ కంపెనీలు,అంతర్జాతీయ మైనింగ్ సంస్థల నుంచి సుమారు 8 దేశాలకు చెందిన 300 మంది ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి,ప్రజల పట్ల బాధ్యతాయుతంగా మైనింగ్ ప్రక్రియను నిర్వహించాలని పిలుపునిచ్చారు.దేశ అవసరాలకు అనుగుణంగా తగినంత బొగ్గు,అల్యూమినియం,రాగి తదితర ఖనిజాలను ఉత్పత్తి చేయాలని, ఈ రంగాలలో దేశాన్ని స్వయంసమృద్ధి దిశగా నడిపించాల్సిన బాధ్యత పరిశ్రమలపై ఉందన్నారు.అదే సమయంలో ప్రకృతికి నష్టం జరగకుండా,ప్రజలకు ఉపయోగపడే విధంగా బాధ్యతాయుత మైనింగ్ ను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ దిశగా పటిష్టమైన నిబంధనలను రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. బొగ్గు గనులు ప్రారంభించడంతో పాటు అవి నడుస్తున్నప్పుడు మూత పడినప్పుడు కూడా ఆ ప్రాంత ప్రకృతికి, ప్రజలకు ఉపయోగ పడే విధంగా యధాతథస్థితిని నెలకొల్పే విధంగా పరిశ్రమలు చర్యలు తీసుకోవాలన్నారు. తమిళనాడు రాష్ట్రంలో కొన్ని గనులు ఈ విషయంలో దేశానికి ఆదర్శప్రాయంగా ఉన్నాయని పేర్కొన్నారు.మూసివేసిన గనుల ద్వారా స్థానిక ప్రజలకు తాగు,సాగునీరు అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించారని,ఈ తరహా పద్ధతులను ఇతర పరిశ్రమల వారు కూడా ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు.బొగ్గు గనుల్లో అనుసరిస్తున్న గనుల మూసివేత విధానాలను ఇతర ఖనిజ పరిశ్రమలలో కూడా అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణహిత మైనింగ్ తో పాటు ప్రజల భాగస్వామ్యంతో వారి అభివృద్ధికి తోడ్పడే విధానాలను మైనింగ్ పరిశ్రమ ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. అంతకు ముందు పర్యావరణహిత,ప్రజాహిత మైనింగ్ ప్రక్రియ విషయాలను వివరిస్తూ రూపొందించిన మిషన్ గ్రీన్ బుక్ రిక్లెయిమ్ అనే పుస్తకాలను కేంద్ర మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రితో పాటు బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపేంద్ర బ్రార్,కోలిండియా చైర్మన్ పీఎం ప్రసాద్,సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్,వివిధ పీ.ఎస్.యూల సీఎండీలు బొగ్గు అల్యూమినియం రాగి పరిశ్రమల అధికారులు,వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## సింగరేణి గని ప్రమాదం లో కార్మికుడికి గాయాలు



**అగ్ని ధార న్యూస్,( రామగుండం ):** సింగరేణి ఆర్జి వన్ 11 ఇంక్లైన్ లో ప్రమాదం జరిగింది.ప్రమాదంలో ఒక కార్మికుడు గాయపడ్డాడు.శుక్రవారం ఉదయం9 గంటల షిఫ్ట్ లో దానిలోని 50వ లెవల్ లో జి.శ్రీకాంత్ అనే బదిలీ వర్కర్ విధులు నిర్వహిస్తుండగా రూఫ్ ఫాల్ అయింది.ఈ ప్రమాదంలో రూఫ్ మీద పడడంతో శ్రీకాంత్ గాయపడ్డాడు.మెడపై గాయాలయ్యాయి.హుటాహుటిన శ్రీకాంత్ ను స్థానిక ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ఏరియా ఆసుపత్రి వైద్యులు శ్రీకాంత్ కు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స చేస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీకాంత్ ను గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరేస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోశం,వైస్ ప్రెసిడెంట్ మాదన మహేష్,ఫిట్ కార్యదర్శి శంకర్,సాయన్న,ఇతర కార్మిక సంఘాల నాయకులు పరామర్శించారు.

## ఖని లో ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అర్జీ1 జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు రోశయ్య చిత్ర పటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ రోశయ్య వాణిజ్య శాస్త్రంలో డిగ్రీ పూర్తి చేశారని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వివిధ శాఖల మంత్రిగా,ముఖ్యమంత్రిగా, తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాలకు గవర్నర్ గా సేవలందించారని తెలిపారు.బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన రోశయ్య రాష్ట్రానికి,ప్రజలకు అనేక సేవలందించారని గుర్తు చేశారు.అర్జీ1 ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం ఆంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సిఏంఓఏఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్, ఏఐటియుసి ప్రతినిధి పద్మ,డివైపిఎం వేణు,సీనియర్ పిఒ హనుమంత రావు,పర్చేస్ అధికారి భీమా,ఏరియా సెక్యూరిటి అధికారి వీరా రెడ్డి,ఆడిట్ అధికారి మోహన్ రావు,ఎస్టేట్ అధికారి సాంబశివరావు పాల్గొన్నారు.

## ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు



**అగ్నిధారన్యూస్ “(సంగారెడ్డి)’** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రోశయ్య 92 జయంతిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అభివృద్ధి అధికారి మసూద్ షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఏపీఓ రమేష్ పంచాయతీ కార్యదర్శులు జిపి ఆపరేటర్ అనిల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్య ఔట్సోర్సింగ్ సిబ్బంది ఆరోగ్యం దృష్ట్యా హెల్త్ క్యాంపు



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూలై 4** మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో 100 రోజుల కార్యాచరణ కార్యక్రమములో.. భాగముగా,తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మున్సిపల్ కమిషనర్ టి రాజాలింగు ఆధ్వర్యంలో.. మందమర్రి మునిసిపాలిటీలో ఔట్సోర్సింగ్ పారిశుధ్య సిబ్బంది,మున్సిపల్ సిబ్బందికి మెప్మా స్వయం సహాయక సంఘాల సిబ్బందికి మరియు 24 వార్డుల ఆర్పి లకు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, మందమర్రి వారి సహకారంతో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయటం జరిగినది.ఈ ఆరోగ్య శిబిరాన్ని డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరీష్ రాజు,ఇతర డాక్టర్లు సందర్శించడం జరిగింది.అనంతరం మునిసిపల్ కమీషనర్. టి. రాజలింగు మాట్లాడుతూ...పారిశుధ్య సిబ్బంది ఆరోగ్యం దృష్ట్యా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది కార్మికులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.వారు డెంగ్యూ మలేరియా వంటి వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రతినెలా ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో.. మునిసిపల్ ఇంజనీరు ఎం.సుమత, రెవిన్యూ ఆఫీసర్ పి.కృష్ణ ప్రసాద్,కార్యాలయ సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యం గోపికృష్ణ మెప్మా ఇన్చార్జి టీఎంసీ ఏ. రఘురాం తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో..ఆరోగ్య శాఖ సిబ్బంది మెడికల్ ఆఫీసర్ ఆర్ రమేష్, జూనియర్ డాక్టర్లు ఎం. విష్ణు తేజ రెడ్డి మరియు డాక్టర్స్ స్పందన,సూపర్వైజర్ ఎస్. కళావతి,హెల్త్ అసిస్టెంట్ లు సుజాత, రాజేశ్వరి మరియు ఆశా వర్కర్లు పాల్గొనడం జరిగింది.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**ఏఐటీయూసీ వనపర్తి శాఖ**




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి సిపిఐ కార్యాలయంలో శుక్రవారం వామపక్ష కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మోష అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ, సిఐటియు జిల్లా కార్యదర్శులు మోష, పుట్టాంజనేయులు టి యు సి ఐ జిల్లా నాయకులు గణేష్ లు మాట్లాడుతూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ మోడీ పాలనలో కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోట్లుగా అమలు విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతన చట్ట ప్రకారం 26 వేలు ఇవ్వాలని పంటలు పండించిన రైతుకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని పలు డిమాండ్లతో సమ్మె చేస్తున్నట్లు తెలిపారు ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాబర్ట్, వ్యవసాయ కార్మిక సంఘం భాష, ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయి లీల, లక్ష్మి, బాల్య నాయక్, నందిమల్ల రాములు, గట్టయ్య, నిక్సన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేస్ లో జరిమానా తో పాటు ఒక రోజు జైలు శిక్ష



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తా లో ఎస్ఐ మాధవరెడ్డి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు పడ్డ నిందితులు మండలంలోని ఎల్లికట్ట గ్రామానికి చెందిన బోల్గం సత్య నారి ,వయసు 35 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం 1రోజు జైలు శిక్ష, మరియు 600 రూపాయలు జరిమానా విధించడం జరిగింది అని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ, మద్యం తాగి వాహా నాలు నడుపుతే జైలు శిక్ష తో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## మహబూబ్ నగర్ నియోజకవర్గంలో టాస్క్ 15వ రీజినల్ సెంటర్ ప్రారంభం

**నిరుద్యోగులు ఉద్యోగా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**టాస్క్ సి ఓ ఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి,ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** మహబూబ్ నగర్ నియోజక వర్గంలో టాస్క్ 15వ రీజినల్ సెంటర్ తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ 15వ శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, టాస్క్ 15వ రీజినల్ సెంటర్ మహబూబ్ నగర్ లో ఏర్పాటు చేయడం సంతోషకరమని, ఈ రీజినల్ సెంటర్ ద్వారా స్థానిక యువతకు వివిధ రంగాలలో వారికి కావాల్సిన నైపుణ్య తరగతులు నిర్వహించి, వారికి ఉపాధికి అవకాశాలు అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో టాస్క్ పనిచేస్తుందని, టాస్క్ అనేది పరిశ్రమలు మరియు విద్యా సంస్థల మధ్య సంబంధాలను ఏర్పరచి, విద్యార్థులకు అందుకు తగ్గట్టుగా సిద్ధం చేస్తామని, టాస్క్ స్కిల్ సెంటర్ ద్వారా ముఖ్యంగా విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్ ట్రైనింగ్,టెక్నికల్ ట్రైనింగ్,ఇండస్ట్రీ ఇంటరాక్షన్ లాంటి అంశాలపై తరగతులు నిర్వహించి,వారు ఎక్కువ ఉపాధి అవకాశాలు పొందేలా కృషిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టాస్క్ సి.ఇ.ఓ శ్రీకాంత్ సిన్హా తో పాటు రీజినల్ హెడ్ సవీన్ రెడ్డి టాస్క్ ప్రతినిధుల బృందం మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**అగ్నిధార న్యూస్ పాలకుర్తి** పాలకుర్తి మండలం బసంనగర్ లోని.. ఇండియా మిషన్ పాఠశాల కు చెందిన ప్రియాంక కుమారి, యం.. సిరి అనే విద్యార్థులు... గత నెల 29 తేదీ ఆదివారం.. సుల్తానాబాద్ పట్టణంలో జరిగిన పెద్దపల్లి జిల్లా స్థాయి. అథ్లెటిక్స్ పోటీలలోపాల్గొని100 మీటర్ల లాంగ్ జంప్...షాట్ పాట్ ఆటలలో... ప్రతిభ కనబరిచి... బంగారు వెండి ... కంచు పథకాలు... సాధించారు.. వీరు ఈనెల ఆరో తారీఖున హన్మకొండ స్టేడియంలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎన్నికయ్యారని కోచ్ కృష్ణమూర్తి గౌడ్ ఒక పత్రిక పట్టణంలో తెలిపారు. సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ మహేంద్ర వైస్ ప్రిన్సిపల్ ప్రేమానందం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు. అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ ..యజమాన్యం.. విద్యార్థులను అభినందించారు...

## విద్యార్థులకు నోట్ బుక్స్ విద్యాసామాగ్రి పంపిణీ

**అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ల దివ్యమూర్తి అభిమానుల సంఘం.**



**అగ్నిధారన్యూస్ నల్లగొండ** నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం మోదినిగూడెం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా నోట్ బుక్స్ మరియు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. విద్యాభివృద్ధే ధ్యేయంతో ముందుకు వెళుతున్నట్టు అభిమానుల సంఘ సభ్యులు తెలిపారు. ఇప్పటివరకు 24 స్కూల్స్ లో విద్యా సామాగ్రి పంపిణీ చేసినట్టు అభిమానుల సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పున్న యాదగిరి, అభిమానుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు వలిశెట్టి నాగరాజు విద్యార్థినీ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే నా బలం, నా బలగం

**కడవరకు కార్యకర్తలతో పాటే**

**ఆర్టీసీ బస్సులో కార్యకర్తలతో ఖర్గే సమావేశానికి**

**బయలుదేరిన వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** కార్యకర్తలే నా బలం, నా బలగమని...కడవరకు కార్యకర్తలతో పాటే ఉంటానని వనపర్తి శాసనసభ్యులు.తూడి మేఘారెడ్డి అన్నారు. తన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులతో హైదరాబాదులో జరిగే గ్రామ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభకు శుక్రవారం ఆయన బస్సు లో బయలుదేరారు. ముందుగా వనపర్తి పట్టణంలో జెండా ఊపి బస్సులను ఎమ్మెల్యే ప్రారంభించారు..వనపర్తి మండలానికి కేటాయించిన ఆర్టీసీ బస్సులో తాను ప్రయాణం చేస్తూ కార్యకర్తల మధ్యన తన ప్రయాణాన్ని ఎంతో ఉత్సాహంగా గడిపారు. సెల్ఫీలు తీసుకుంటూ వారితో మాట్లాడుతూ తన ప్రయాణాన్ని కొనసాగించారు.

## కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదరాబాద్ ఎల్ బి స్టేడియం లో ఏర్పాటు చేసిన, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు , బూత్ కమిటీ సభ్యుల మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న భారత జాతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మరియు తెలంగాణ రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, దేవుని పడకల్ మాజీ సర్పంచ్ శ్రీశైలం, తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుల చలో హైదరాబాద్



**అన్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూలై 4** కార్మిక గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు చలో హైదరాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు మండల కాంగ్రెస్ బ్లాక్ స్థాయి నాయకులు పట్టణ కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ముఖ్యఅతిథిగా, విచ్చేస్తున్న గ్రామ అధ్యక్షుల భారీ బహిరంగ సభలో పాల్గొనడానికి బయలుదేరిన,మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి,ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరు లక్ష్మణ్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద భాస్కర్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నేరువట్ల శ్రీనివాస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఆఫీస్,సంఘీ సదానందం,ఉదయ్ మంద తిరుమల,ఆకారం రమేష్,మంకు రమేష్,మాయ తిరుపతి,ఎర్ర రాజు,రాచర్ల గణేష్,రాయబారం కిరణ్, ఎండి నిజాం,తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియాలో ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు..

**జనరల్ మేనేజర్ కార్యాలయంలో..**

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూలై 4,**జనరల్ మేనేజర్ కార్యాలయంలో.. నిర్వహించినటువంటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి మరియు తమిళనాడు కర్నాటక మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ హాజరయ్యారు. ముందుగా వారి చిత్రపటానికి పూలమాలవేసి వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.యం మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య గుంటూరు జిల్లా, వేమూరులో జన్మించార ని తండ్రి కిలారి కోటేశ్వరరావు గుంటూరు మిర్చి మార్కెట్ యార్డ్ కౌన్సిలర్ మరియు ఛైర్మన్‌గా పనిచేశారని. రోశయ్య గుంటూరు హిందూ కళాశాల మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి వాణిజ్య శాస్త్రంలో పట్టభద్రుడయ్యాడని. ఆయన రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి వచ్చారని తన తండ్రి రాజకీయాల్లో ఉన్నందున,రోశయ్య కూడా రాజకీయాల్లోకి ప్రవేశించారని,కొణిజేటి రోశయ్య,1968లో మొదటిసారిగా మరియు 1974,1980 లలో శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యారని. ఆయన 2009, సెప్టెంబరు 3 నుండి 2010, నవంబరు 24 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు అలాగే ఆర్థిక మంత్రిగా అనేక సంవత్సరాలు పనిచేశారు. 2009-10 బడ్జెటుతో కలిపి మొత్తం 15 సార్లు రాష్ట్ర బడ్జెటును ప్రవేశపెట్టారు. కొణిజేటి రోశయ్య తెలుగు రాజకీయ నాయకులు మరియు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నరుగా కూడా పనిచేశారు అని అన్నారు. తరువాత రాజకీయాలను వదిలేసి ఒక సామాన్య వ్యక్తి గా జీవించారు అని,88 సం,లో ఉదయం పూట ఒక్కసారిగా బి.పి పడిపోవడం తో రోశయ్యని ఆసుపత్రికి తీసుకువెళ్ళే మార్గమధ్యలో ఆయన తుదిశ్వాస విడిచారని జి.ఎం జి.దేవేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో.. ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్,ఏఐటీయూసీ స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ జి.ఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాప్యం లేకుండా..సీ. ఎం.పీ.ఎఫ్ సేవలను ఉద్యోగులకు త్వరగా అందించేందుకు కృషి..

**సీ.ఎం.పి.ఎఫ్ రీజనల్ కమిషనర్ హరిపచౌరి**

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూలై 4** జాప్యం లేకుండా.. సీ.ఎం.పి.ఎఫ్ సేవలను ఉద్యోగులకు త్వరగా అందించేందుకు కృషి చేస్తున్నామని, సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి అన్నారు. మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని, కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీ.ఎం.పి.ఎఫ్ పెన్షన్ లకు సంబంధించిన లావాదేవిలు అన్నీ సి-కేర్స్ పోర్టల్ ద్వారా, మాత్రమే జరుగు తున్నట్టు తెలిపారు. అలాగే కొత్తగా సీ.ఎం.పి.ఎఫ్ పెన్షన్ కి సంబంధించిన క్లెయిమ్స్ త్వరగతిన పూర్తి చేయడానికి ప్రయాస్ అనే పద్దతిని తీసుకువచ్చామని అన్నారు. బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ గా సీ.ఎం పి.ఎఫ్ పెన్షన్ సంబంధించిన క్లైములను సెటిల్ చేస్తు న్నామని అన్నారు. మధ్యవర్తులు ప్రమేయం లేకుండా సీ.ఎం.పి.ఎఫ్ సేవలను పారదర్శ కంగా పొందవచ్చు అని తెలిపారు. కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ మాట్లాడుతూ...ఈ ప్రయాస్ ద్వారా, సీ.ఎం.పి.ఎఫ్,పెన్షన్ కి సంబందించిన సమస్యలు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తు చర్యలు తీసుకుంటున్న అధికారులకు ధన్యవాదలు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, సి.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్ గోవర్ధన్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డి.వై.పి.ఎం ఆసిఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ ఆఫీసు సిబ్బంది,అన్ని గనుల సంక్షేమ అధికారులు, క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకి పరామర్శ



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన అడువాల మల్లమ్మ ఇటీవలే మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, ఆయన వెంట మండల కన్వీనర్ తాటికొండ శంకర్ ఉన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిల్లిపల్లె ఫంక్షన్ హాల్లో గుండారం గ్రామానికి చెందిన, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండే రమేష్ ( ఠాగూర్ ) - స్రవంతి ల కుమార్తె సహస్ర పటేల్ నూతన వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

# రొడ్డు భద్రత చర్యలు పకడ్బందీగా అమలు చేయాలి

**అక్రమ ఇసుక, మట్టి రవాణా అరికట్టెందుకు చర్యలు.**
**ఇసుక, మట్టి సీనియర్ సిటిజన్ యాక్ట్**
**పలు అంశాల పై సమీక్ష.**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి , జూలై-4:** రొడ్డు భద్రత చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరెట్ లో పోలీస్ అధికారులతో ఇసుక, మట్టి తరలింపు, సీనియర్ సిటిజన్ యాక్ట్ అమలు వంటి పలు అంశాల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, డిసిపి కరుణాకర్ లతో కలిసి కన్వెర్జెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, నగరంలో ముఖ్యమైన 16 రొడ్ల ను గుర్తించి ట్రాఫిక్ లైట్ ఏర్పాటు, వాహనాల వేగాన్ని నియంత్రణకు అవసరమైన స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. మీడీయన్ దగ్గర రేడియేషన్ స్టీక్కర్ రొడ్ల పక్కన అవసరమైన సైన్ బోర్డ్ లను ఏర్పాటు చేయాలని, అన్నారు. నగరంలో వర్షాల వల్ల నీరు ఎక్కడా ఆగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్.కె.ఆర్ అధికారులకు సూచించారు. మంథని రొడ్డు, బస్టాండ్ వద్ద రైల్వే స్టేషన్ రోడ్డు లో ఫ్రీ లెఫ్ట్ ఉండేలా లెఫ్ట్ సైడ్ విస్తరణకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన భూమి అందుబాటులో ఉందని, పనుల వారం రోజులలో ప్రారంభించాలని అన్నారు. నగరంలోని రోడ్ల పై ఎక్కడా గుంతలు లేకుండా చూడాలని అన్నారు.మిడియన్ పై ఉన్న మొక్కల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.పెద్దపల్లి పట్టణంలో వ్యూహాత్మకంగా ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర సిసి కేమేరాలను ఏర్పాటు చేసి ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిని గుర్తించే వ్యవస్థ ఏర్పాటు చేయాలని, ఈ సిసి కేమేరాలను జిల్లా పోలీసు కమాండ్ కంట్రోలై రూమ్ కు అటాచ్ చేయాలని, ఇక్కడ మంచి ఫలితాలు వస్తే గోదావరిఖని, మంథని లో సైతం అమలు చేయవచ్చని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ లో కొన్ని ఫేక్ దరఖాస్తులు వచ్చాయని వెరిఫై చేయాల్సిందిగా హైదరాబాద్ నుంచి ఆదేశాలు వచ్చాయని, దీనిలో పోలీస్ శాఖ అధికారులు తమ సహకారం అందించాలని అన్నారు.ఆపరేషన్ ముస్కాన్/ స్మైల్ కార్యక్రమంలో రెస్క్యూ చేసిన బాల కార్మికులను తప్పనిసరిగా పాఠశాలల్లో జాయిన్ చేయాలని అన్నారు.జిల్లాలో భారీ వర్షాల సమయంలో వాగులు, చెరువుల నీటి వనరుల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని అన్నారు. విపత్తు నిర్వహణ కు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సినియర్ సిటిజన్ యాక్ట్ కేసుల్లో ఆర్.డి.ఓ. తహసిల్దార్ ఆర్డర్ లను క్షేత్రస్థాయిలో అమలు అయ్యేలా పోలీసులు సహకరించాలని, ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకోవాలని అన్నారు.మంథని వైపు ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ఫిర్యాదులు అందుతున్నాయని, రాత్రి సమయంలో ఎటువంటి ఇసుక తరలింపు అనుమతులు లేవని, జిల్లాలో అక్రమ ఇసుక, మట్టి రవాణా అరికట్టెందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, ఏసిపి ట్రాఫిక్ శ్రీనివాస్ రవాణా అధికారి రంగా రావు, ఈఈ ఆర్ బీ భావ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవాన్ని విజయవంతం చేయండి

**జగిత్యాల :** వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఏక్ పెడ్ మా కే నామ్ ' (మన తల్లి పేరిట ఒక మొక్క నాటుదాం) కార్యక్రమాన్ని జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో కలెక్టర్ ప్రారంభించారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 ను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని సహకార సంఘాల పరిధిలో శుక్రవారం నాడు పెద్ద సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. జగిత్యాల పాక్స్ లో ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మొక్కలు నాటి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ భాగస్వామ్యం కావడం ప్రశంసనీయం అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సహకార అధికారి సి .హెచ్. మనోజ్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఒకే రోజు 2500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సహకార సంఘాల పరిధి లోని అన్ని కార్యాలయాలు, గోదాముల పరిధి లో ఉన్న ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొక్కల సంరక్షణ ను జియో ట్యాగింగ్ ద్వారా పరివేక్షిస్తామన్నారు.



కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, అర్బన్ తహశీల్దార్ రామ్ మోహన్,ప్యాక్ జగిత్యాల అధ్యక్షుడు పత్తి మహిపాల్ రెడ్డి, కల్లెడ పాక్స్ చైర్మన్ సందీప్ రావు సహకార శాఖ అధికారులు సాయి కుమార్, సుజాత జగిత్యాల పీఏసీఎస్ కార్యదర్శి వేణు జగిత్యాల అర్బన్ మండల వ్యవసాయ అధికారి వినీల తదితరులు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి దొడ్డి కొమురయ్య

**జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**

**జగిత్యాల :** భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం పోరాటం చేసిన గొప్ప మహానీయుడు దొడ్డి కొమురయ్య జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత -సురేష్ అని అన్నారు.. శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు,తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య విగ్రహనికి జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత -సురేష్ పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం పోరాటం చేసిన గొప్ప మహానీయుడు దొడ్డి కొమురయ్య కొనియాడారు.గొల్ల కర్మల అభ్యున్నతి కి కేసీఆర్ ఎంతో కృషి చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గొల్ల కుర్మలకు గోర్లు ఇస్తా అన్నారు.ఇంకా ఎందుకు ఇవ్వడం లేదు అని దావా వసంత ప్రశ్నించారు.తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరిలూదిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం అని నేడు ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు.దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తి ని పుణికి పుచ్చుకొని సాధించుకున్న తెలంగాణలో వారి ఆశయ సాధన లకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కూర్మ సంఘం నాయకులు దయాల మల్లారెడ్డి, వొళ్ళేం మల్లేశం, భగవాన్ రాజ్, పుల్లా మహేష్, చెట్టే గంగాధర్,



అచ్చు రాజమల్లు, దయాల మహేశ్, రంజిత్ మహేందర్, భార్గవ్ రాజ్, మల్లు కొమ్మురయ్య,బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్ రావు, చింత గంగాధర్, నీలి ప్రతాప్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం ఆందజేత

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామానికి చెందిన పెద్దూర్ రాములు అనారోగ్యంతో బాధ పడుతూ మరణించడం జరిగింది. ఈ విషయం స్థానిక గ్రామ మాజీ సర్పంచ్ గౌత రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గౌత రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, గోపాల్, జంగయ్య, వెంకటయ్య, కృష్ణ, తిరుపతి, మణికంఠ, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నిక ల్లో కలిసి పనిచేయాలి

**బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని లింగసాంపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు హైదరాబాదులోని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన లింగసాని పల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఈసందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న దేవాలయానికి సహకరించమని కోరగా తప్పకుండా సహకరిస్తానని ఉప్పల వెంకటేష్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరుశ రాములు ,శేఖర్ రెడ్డి, భీమయ్య ,అజయ్,మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్ నిరంజన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి.

**ఎమ్మెల్యే సహకారంతో సీఎంఆర్ ఎఫ్ చెక్ అందజేత**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు 1) ఢిల్లీ మమత 21000 , 2) బుర మోని పవన్ కుమార్ 36000 ముఖ్య మంత్రి సహాయనిది చెక్కులను గ్రామ పంచాయతీ ఆవరణలో మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి కి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి కి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీవాడు సభ్యులు సోప్పరి శ్రీను గొర్రె అంజయ్య, నాయకులు వడ్డే శ్రీను, రావిచెట్టి ఆంజనేయులు, బుర ముని వెంకటయ్య, గొర్రె సత్తయ్య సొప్పరి మహేష్ సాకలి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ కల్వకుర్తి కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**సిపిఎం పార్టీ కల్వకుర్తి కార్యాలయంలో తెలంగాణ సాయుధ రైతంగ పోరాట యోధులు దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి జరిపారు. వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణలో నైజాం సర్కార్ రాజా కర్ల ఆకృత్యాలు దుర్మార్గమైన దోపిడీ వ్యవస్థ వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు కొమరయ్య అన్నారు. దొరలు భూస్వాముల దౌర్జన్యాలకు విసిగి వేసారిన సామాన్య ప్రజానీకం గుతుపలు అందుకొని తిరగబడ్డారని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ద్వారా ఆనాడు పది లక్షల భూమి పంపిణీ జరిగిందని అన్నారు. దొడ్డి కొమురయ్య లాంటి నాయకుల స్ఫూర్తితో పెద్ద ఎత్తున గ్రామ గ్రామాన ఆంధ్ర మహాసభ పేరుతో ప్రజలు చైతన్యమై దోపిడీ వ్యవస్థ పై తిరుగుబాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు సిఐటియు మండల కన్వీనర్ బాలయ్య ,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రజా నాట్యమండలి జిల్లా కన్వీనర్ జగన్ మరియు ముద్దమల్ల చంద్రయ్య సిఐటియు నాయకులు పర్వతాలు, కృష్ణ, బీరయ్య, నరేష్, మల్లేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సమావేశానికి బయలు దేరిన ముఖ్య నాయకులు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియం లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సమావేశానికి తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున బయలు దేరడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ అజీజ్,మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బికినీ సూట్‌లో గ్లామర్‌తో మతిపోగొడుతున్న ప్రగ్యా జైస్వాల్






# మహేష్, రాజమౌళి సినిమా ఆ ఓటీటీలోనే...

దర్శక దిగ్గజం రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఎస్ఎస్ఎంబి29 సినిమా ఇప్పుడు మన దేశంలోనే కాదు అంతర్జాతీయ స్థాయిలోనూ సినీ వర్గాలను ఆకర్షిస్తోంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ హక్కుల్ని విక్రయించారంటూ వస్తున్న వార్తలు కూడా సంచలనంగా మారాయి. దీనికి కారణం చరిత్రలోనే ఎన్నడూ లేనంత భారీ స్థాయిలో ఈ సినిమా ఓటీటీ హక్కుల ధర పలకడమే. ఇప్పటి దాకా ఓటీటీలో అత్యధిక ధర పలికిన చిత్రంగా రాజమౌళి, రామ్‌చరణ్,ఎన్టీయార్‌ల సినిమా ఆర్‌ఆర్‌ఆర్ నిలుస్తోంది. ఆ తర్వాత సుకుమార్, అల్లు అర్జున్‌ల పుష్ప 2, లోకేష్ కనగరాజ్ హీరో విజయ్‌ల తమిళ చిత్రం లియో, అట్లీ, షారూఖ్‌ఖాన్‌ల హిందీ చిత్రం జవాన్, ప్రశాంత్ నీల్, ప్రభాస్‌ల సలార్, ఓంరౌత్, ప్రభాస్‌ల ఆదిపురుష్, సిద్ధార్థ్ ఆనంద్, షారూఖ్ ల పఠాన్ చిత్రాలు నిలుస్తున్నాయి ఇవన్నీ రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల మధ్య చెల్లించి నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్‌లు స్వంతం చేసుకున్నట్టు సమాచారం. వీటిలో ఆదిపురుష్, పఠాన్, పుష్ప2 తప్ప మిగిలినవన్నీ నెట్‌ఫ్లిక్స్ ఖాతాలోనే పడ్డాయి. తద్వారా భారతీయ సినిమాలకు అత్యధిక రేట్లకు కొనుగోలు చేయడంలో ఎవరికీ అందనంత స్థాయిలో నెట్‌ఫ్లిక్స్ దూసుకుపోతోంది. అదే క్రమంలో మరోసారి తన సత్తా చాటిన నెట్‌ఫ్లిక్స్ ఎస్ఎస్ఎంబి 29 హక్కుల్ని కూడా దక్కించుకుందని తెలుస్తోంది. ఇటీవలి కాలంలో మరే చిత్రానికి పెట్టనంత ధరను చెల్లించి ఈ చిత్రం పోస్ట్ థియేట్రికల్ ఓటీటీ స్ట్రీమింగ్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేసిందని తెలుస్తోంది. తద్వారా ఇది భారతీయ సినిమా చరిత్రలో అతిపెద్ద నాన్-థియేట్రికల్ డీల్స్‌గా నిలుస్తోందని సమాచారం. రాజమౌళి మునుపటి చిత్రం ఆర్‌ఆర్‌ఆర్ సైతం నెట్‌ఫ్లిక్స్‌లోనే ఆ సినిమాను కూడా భారీ ధరకు కొనుగోలు చేసిన నెట్‌ఫ్లిక్స్ ప్రారంభంలోనే అద్భుతమైన వీక్షక విజయం అందుకుంది, అంతేకాక ఆ సినిమా పాట ఆస్కార్ అందుకోవడంతో నెట్‌ఫ్లిక్స్‌కు మరోసారి కాసుల పంట పండింది. ఆ అవార్డ్ ద్వారా వచ్చిన ప్రపంచవ్యాప్త గుర్తింపుతో ఓటీటీలో ఆ సినిమాకు వీక్షకులు వెల్లువెత్తారు. దాంతో ఆర్‌ఆర్‌ఆర్‌కి భారీ ధర చెల్లించినప్పటికీ నెట్‌ఫ్లిక్స్ భారీ లాభాలను ఆర్జించడానికి ఇదో కారణం. ఈ నేపథ్యంలో రాజమౌళి చిత్రాలపై గురి కుదిరిన నెట్‌ఫ్లిక్స్ చాలా ముందస్తుగానే ఓటీటీ హక్కులపై కన్నేసింది. అపజయాలు అంతే తెలియని దర్శకుడు రూపొందిస్తున్న ఎస్ఎస్ఎంబి 29 చిత్రంలో ప్రియాంక చోప్రా వంటి ఇంటర్నేషనల్ స్టార్ ఉండడం అంతర్జాతీయ ప్రేక్షకుల్ని కూడా ఆకట్టుకునే అంశమే. అందుకే ఈ చిత్రం అత్యంత భారీ ధర పలికింది అనుకోవచ్చు. వచ్చే 2027లో విడుదల కానున్న ఈ భారీ చిత్రం ఇంకెన్నో సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.

# 'విశ్వంభర'లో ఊహించని ట్విస్ట్.. చిరు పాటనే రీమిక్స్ చేయబోతున్న మేకర్స్?



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం విశ్వంభర సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. సోషియో-ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమాకి సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో ఓ రీమిక్స్ సాంగ్ ఉండబోతోందని ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, చిరంజీవి నటించిన సూపర్ హిట్ సినిమాలోని ఏదైన ఒక పాటను 'విశ్వంభర' సినిమాలో రీమిక్స్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తల్లో ఎంతవరకు నిజముందో తెలియదు కానీ సోషల్ మీడియాలో దీనిపై పెద్ద చర్చ జరుగుతోంది. బాలీవుడ్ నటి మౌని రాయ్ ఈ స్పెషల్ సాంగ్ లో చిరంజీవితో కలిసి స్టెప్పులు వేయనున్నారని కూడా సమాచారం. 'విశ్వంభర' సినిమాకు ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.



## 'పుష్ప 2' రికార్డు బ్రేక్ చేసిన 'హరి హర వీరమల్లు'..

# 24 గంటల్లోనే రికార్డుల మోత!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు నిన్నటినుంచి సంబరాలు చేసుకుంటున్నారు. చాలా రోజులుగా ఫ్యాన్స్ ఎదురుచూసిన హరిహర వీరమల్లు ట్రైలర్ గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ ట్రైలర్ విడుదలైన 24 గంటల్లోనే అద్భుతమైన రికార్డులను సృష్టించి టాలీవుడ్‌లో సరికొత్త చరిత్రను లిఖిస్తుంది. ఇప్పటివరకు 24 గంటల్లో యూట్యూబ్‌లో అత్యధిక వ్యూస్ సాధించిన ట్రైలర్‌గా అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 పేరిటా ఈ రికార్డు ఉండగా.. ఇప్పుడది హరి హర వీరమల్లు సొంతం చేసుకుంది. ఈ చిత్రం కేవలం 24 గంటల్లో తెలుగులో మాత్రమే 48 మిలియన్లకు పైగా (4.8 కోట్ల) వ్యూస్ సాధించి, తెలుగు చిత్ర పరిశ్రమలో 24 గంటల్లో అత్యధిక వ్యూస్ పొందిన ట్రైలర్‌గా నిలిచింది. అలాగే అన్ని భాషల్లో కలిపి ఈ ట్రైలర్ 61.7 మిలియన్లకు పైగా (6.17 కోట్ల) వ్యూస్ సాధించిందని చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. దీంతో టాలీవుడ్ చరిత్రలో ఈ రికార్డు సాధించిన మొదటి చిత్రంగా హరి హర వీరమల్లు రికార్డులకెక్కింది. ఈ ట్రైలర్‌లో పవన్ కళ్యాణ్ స్టైల్, డైలాగ్‌లు, యాక్షన్ సన్నివేశాలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక జూలై 24, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో చూడాలి.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
RNI TITLE CODE:TELTEL/2024/89359 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com